
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



SINCE: 1984
చైతన్య కాలేజ్
Cell: 93908 22625
ONE SITTING (For Discontinued)
B.Tech, M.Tech, Diploma
M.B.A, M.C.A, M.Sc, M.A.
B.A, B.Com, B.Sc, B.B.A,
U.G.C. Recog. Universities
10th & Inter TOSS / APOSS / NIOS

డైరెక్టర్: బి.వి. త్రినాథ్ M.A, M.Ed, M.Phil, L.L.B



| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 97 | ది. 16-7-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 97 | Date : 16-7-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |


# నదుల అనుసంధానం చారిత్రాత్మక నిర్ణయం

- పట్టిసీమతో రాయలసీమకు నీటిని తరలించే అవకాశం
- రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- ఇరిగేషన్ కు ప్రభుత్వంలో అత్యధిక ప్రాధాన్యత
- రెండేళ్లలో సాగునీటి రంగానికి రూ.24 వేల కోట్లు ఖర్చు చేశాం
- రైతులకు ద్రోహం చేసిన గత ప్రభుత్వం
- పోలవరం పూర్తయితే గ్రావిటీ ద్వారానే నీరు
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చంద్రబాబు
- ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమంలో ఘనంగా జల హారతి







**ఇబ్రహీంపట్నం,జూలై 15 (వార్తాప్రభ) :** వచ్చే మూడేళ్లలో 36 ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద బుధవారం పవిత్ర జల హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ పట్టిసీమ నుంచి గోదావరి నీళు కృష్ణ డెల్టాకు తరలించడం వల్ల శ్రీశైలంలో నీటిని పొదుపు చేసుకోగలిగామని చెప్పారు. అక్కడి నుంచి రాయలసీమ ప్రాంతానికి నీటిని తరలించేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. 2014 -- 19 మధ్యకాలంలో సాగునీటి రంగానికి రూ. 68 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. 2024 నుంచి రెండేళ్లలో రూ. 24 వేల కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. గత పాలకులు అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయినా పట్టించుకోలేదని విమర్శించారు. గుండ్లకమ్మ, పులిచింతల గేట్లు కొట్టుకుపోయినా మాట్లాడలేదని, ప్రాజెక్టుల మరమ్మతులకు పైసా కూడా ఇవ్వలేదని, కనీసం గ్రీజు కూడా పూయలేదని విమర్శించారు. డయాఫ్రం వాల్ కూడా కొట్టుకుపోయేలా చేశారన్నారు.అతి ముఖ్యమైన ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం దేశద్రోహం, రాష్ట్ర ద్రోహం అవుతుందన్నారు. తాము తుంగభద్ర డ్యామ్ కు కొత్త గేట్లు ఏర్పాటు చేయించమని, ధవళేశ్వరం బ్యారేజీకి రూ.152 కోట్లతో కొత్త గేట్లు ఏర్పాటు చేసే పనులు ప్రారంభించినట్లు చెప్పారు. 2014 -- 19 మధ్యకాలంలో పోలవరం ప్రాజెక్టు 72 శాతం పనులు పూర్తి చేశామని, 2019 -- 24 మధ్య కనీసం రెండు శాతం కూడా పనులు చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు గత పాలకులు ద్రోహం చేశారని ఆరోపించారు. తాను 37సార్లు నేరుగా పోలవరం ప్రాజెక్టు సందర్శించాలని 136 సార్లు సమీక్షించానని, ప్రస్తుతం ప్రాజెక్టు 89 శాతం మేర పూర్తి చేసామని చెప్పారు. ప్రాజెక్ట్ నిర్వాసితులకు రూ.2250 కోట్లు చెల్లించామన్నారు.2027 మార్చి నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని, రాష్ట్రానికి జీవనాడిగా మారుస్తామని ప్రకటించారు. ఆ ప్రాజెక్టు పూర్తయితే నేరుగా గ్రావిటీ ద్వారానే నీరు వస్తుందని చెప్పారు. వంశధార నుంచి పెన్నా వరకు రాష్ట్రంలో నదులు అనుసంధానం తన ఆకాంక్ష అని చంద్రబాబు స్పష్టం చేశారు. గంగా -- కావేరి నదులు కూడా అనుసంధానమైతే భారత్ కు తిరిగి ఉండదని చెప్పారు. సముద్రంలోకి వెళ్లే నీటిని సాగు, తాగు పారిశ్రామిక అవసరాలకు వినియోగిస్తే పెద్ద ఎత్తున సంపద సృష్టి జరుగుతుందని తెలిపారు. గోల్డెన్ క్వాడ్రిలేటరల్ రహదారితో దేశ ఆర్థిక పరిస్థితి మారిపోయిందని చెప్పారు.కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సత్య కుమార్ యాదవ్, రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రముఖ ఇంజనీర్ కె.ఎల్.రావు కుమారుడు విజయరావు, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్, విప్ నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికాభివృద్ధి కేంద్రంగా అమరావతి

- అమరావతి 2.0 ఇంటిగ్రేటెడ్ మాస్టర్ ప్లాన్ పై సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, జూలై 15 (వార్తాప్రభ) :** రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు వచ్చి నివసించేలా రాజధాని అమరావతి ఇంటిగ్రేటెడ్ మాస్టర్ ప్లాన్ ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ఆర్థికాభివృద్ధికి కేంద్ర బిందువుగా నిలిచే ప్రపంచ స్థాయి నగరంగా . అమరావతి--2.0 ఇంటిగ్రేటెడ్ మాస్టర్ ప్లాన్, ల్యాండ్ పూలింగ్ స్కీమ్ (ఎల్.పి.ఎస్-2) రూపకల్పన పనుల పురోగతిపై అధికారులు, సింగపూర్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సింగపూర్ ప్రతినిధులు ప్రాజెక్టు పరిధి, అమలు ప్రణాళిక, దశలవారీ కార్యాచరణను ముఖ్యమంత్రికి వివరించారు. ఏరియా ప్లాన్, మౌలిక వసతుల ప్రణాళిక, పెట్టుబడి నమూనా వంటి అంశాలను ప్రాజెక్టులో భాగం చేస్తున్నట్టు తెలిపారు. ఉద్యోగాలు కల్పించేలా అమరావతి ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలని సీఎం సూచించారు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లతో అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా నిర్మిస్తున్నామని... ఎల్‌నినోతో సమస్య తలెత్తినా... పట్టిసీమ ద్వారా గోదావరి జలాలు కృష్ణా నదికి తీసుకురావడంతో రాజధాని ప్రాంతం జల వనరులతో కళకళలాడుతోందని చెప్పారు. అమరావతిని ఆర్థికంగా బలోపేతం చేసేలా క్రియేటివ్ సిటీ నిర్మాణం చేయాల్సి ఉందన్నారు. గ్లోబల్ బెంచ్ మార్కింగ్ చేరుకోవడం, అత్యధిక తలసరి ఆదాయం సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు వివరించారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ బిల్డింగ్ విధానంతో పర్యావరణ అనుకూల విధానాలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమీక్షకు మంత్రి పి.నారాయణ, పురపాలక, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శులు సురేశ్ కుమార్, పీయూష్ కుమార్ సహా ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# భారత్ టెక్స్--2026లో ఆంధ్రప్రదేశ్‌కు రూ.4,100 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు




**న్యూఢిల్లీ,జూలై 15 (వార్తాప్రభ) :** న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న భారత్ టెక్స్--2026 ప్రదర్శన రెండో రోజు ఆంధ్రప్రదేశ్‌కు రూ.4,100 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు లభించాయి. విశాఖపట్నంలో రూ.4,000 కోట్ల పెట్టుబడితో సుస్థిర టెక్స్‌టైల్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు చేసేందుకు ఒక ఎంఓయూ కుదిరింది. మరోవైపు రూ.100 కోట్ల పెట్టుబడితో గార్మెంట్ తయారీ యూనిట్ ఏర్పాటుకు మరో ఎంఓయూ కుదిరింది. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 3,000 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ కె. రేఖారాణి ఆధ్వర్యంలో రెండు కీలక అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదిరాయి. భారత్ టెక్స్‌లో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ పెవిలియన్‌ను ఎమ్మెల్యే బైరెడ్డి జయ నాగేశ్వర రెడ్డి సందర్శించి, రాష్ట్రంలోని చేనేత, జౌళి సంస్థలు, నేతన్నల భాగస్వామ్యాన్ని అభినందించారు. ప్రతిపాదిత బనవాసి ఎంఎస్ఎంఈ పార్క్ అభివృద్ధిపై టెక్స్‌టైల్ పార్క్ ప్రతినిధులతో చర్చించిన ఆయన, మ్యాజిక్ వీవ్స్ స్టాల్‌ను సందర్శించి యెమ్మిగనూరు ఉత్పత్తులకు ప్రత్యేక బ్రాండ్ గుర్తింపు తీసుకురావాలని సూచించారు. పెవిలియన్‌ను కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ డెవలప్‌మెంట్ కమిషనర్ ఫర్ హ్యాండ్లూమ్స్ డాక్టర్ ఎం. బీనా, కర్ణాటక ప్రభుత్వం ఎంఎస్ఎంఈ, గనులు, జౌళి, చక్కెర శాఖ కార్యదర్శి రోహిణి సింధూరి, కర్ణాటక టెక్స్‌టైల్ డెవలప్‌మెంట్ కమిషనర్ బసవరాజు సందర్శించారు. ఈ సందర్భంగా వారు రాష్ట్రాల మధ్య సహకారం, సామర్థ్య పెంపు, పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. అలాగే ఫ్యాబిండియా కంట్రీ హెడ్ శైలా త్యాగి, రీజినల్ హెడ్ కుల్‌దీప్ కచ్చవాహా, అర్వింద్ లిమిటెడ్, ట్రైడెంట్ గ్రూప్, హ్యాండ్లూమ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ప్రతినిధులు, కంచీపురం సిల్క్ పార్క్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట రామనాథన్, భారత్ టెక్స్--2026 నిర్వహణ కమిటీ చైర్మన్, టెక్స్‌పోర్ట్ ఇండస్ట్రీస్ యజమాని నరేన్ గోయెంకా, వజీర్ అడ్వైజర్స్ ప్రతినిధులు పెవిలియన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఉప్పాడ జమ్దాని, వెంకటగిరి చీరలు సహా ఆంధ్రప్రదేశ్ చేనేత ఉత్పత్తులకు మార్కెట్ విస్తరణ, పెట్టుబడులు, కొనుగోలు అవకాశాలపై చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా కె. రేఖారాణి మాట్లాడుతూ, భారత్ టెక్స్--2026లో రాష్ట్రానికి లభిస్తున్న పెట్టుబడి ప్రతిపాదనలు, పరిశ్రమల నుంచి వస్తున్న స్పందన ఆంధ్రప్రదేశ్ జౌళి రంగంపై పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని తెలిపారు. వీటి ద్వారా రాష్ట్రంలో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, మార్కెట్ అనుసంధానం మరింత బలోపేతం అవుతాయని ఆమె పేర్కొన్నారు.

# నా ఆపరేషన్లకు అయిన ఖర్చు నేనే భరించా..

- నేను ప్రజాధనాన్ని ఉపయోగించుకోను :: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**విజయవాడ,జూలై 15 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆస్పత్రిలో తన భుజానికి జరిగిన శస్త్ర చికిత్సకు అయిన ఖర్చు దాదాపు పాతిక లక్షల పైగా మొత్తం సొంత నిధుల నుంచే వెచ్చిస్తున్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం ప్రకటన విడుదల చేశారు. ఆపరేషన్ తోపాటు ప్రయాణానికి అయ్యే ఖర్చులు మొత్తం స్వయంగా భరిస్తున్నారు. గతంలో ముక్కుకి జరిగిన శస్త్ర చికిత్స సైతం సొంత నిధులతోనే చేయించుకున్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్ర మంత్రివర్గ సభ్యులకు ఆరోగ్య పరమైన సమస్యలు తలెత్తినప్పుడు చికిత్సకు అయ్యే వ్యయాన్ని ప్రభుత్వం నుంచి పొందే అవకాశం ఉన్నప్పటికీ, ప్రజాధనాన్ని వ్యక్తిగత అవసరాలకు వినియోగించకూడదన్న స్వీయ నిబంధనను పవన్ కళ్యాణ్ పాటిస్తున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముంబై నుంచి నేరుగా హైదరాబాద్ ఇంటికి చేరుకున్నారుకీ-హోల్ పద్ధతిలో ఆపరేషన్ 'డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుడి భుజంలోని 'రొటేటర్ కఫ్'కు తీవ్రమైన గాయమైంది. భుజంలోని సుప్రాస్పినేటస్, ఇన్‌ఫ్రాస్పినేటస్ అనే కండర బంధనాలు (టెండన్స్) అధికంగా చిరిగిపోవడంతో పాటు, గ్రేటర్ ట్యూబరోసిటీ ఎముక వద్ద ఫ్రాక్చర్ కూడా అయినట్లు నిర్ధారణ అయింది'అని వైద్యులు వివరించారు. ఈ గాయానికి జూలై 11న కోకిలాబెన్ ఆసుపత్రిలో డాక్టర్ పార్దీవాలా విజయవంతంగా 'ఆర్థ్రోస్కోపిక్ రిపేర్' సర్జరీ నిర్వహించారు. కీ-హోల్ పద్ధతిలో జరిగిన ఈ ఆపరేషన్ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు. శస్త్రచికిత్స అనంతరం ఆయన కొంతకాలం విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుంది. అనంతరం వైద్యుల పర్యవేక్షణలో ఒక పక్కా ప్రణాళికతో కూడిన 'షోల్డర్ రిహాబిలిటేషన్ ప్రోగ్రామ్' ఉంటుంది. ఈ పునరావాస ప్రక్రియ ద్వారా రాబోయే నాలుగు నెలల్లో ఆయన భుజం పనితీరు తిరిగి పూర్తిగా సాధారణ స్థితికి వస్తుంది అని వైద్యులు అంచనా వేస్తున్నారు.

**పవన్ కల్యాణ్ అభిమానుల హర్షం..** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ డిశ్చార్జ్ అయ్యి హైదరాబాద్ లోని నివాసానికి చేరుకొన్నారు..డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రెండు భుజాలకు సంబంధించిన 'రొటేటర్ కఫ్' సమస్యలతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో చికిత్స నిమిత్తం ఈ నెల 10న ఆసుపత్రిలో చేరారు. ఆయన కుడి భుజానికి వైద్యులు సుమారు మూడున్నర గంటల పాటు శస్త్రచికిత్స నిర్వహించారు. సర్జరీ అనంతరం గత నాలుగు రోజులుగా వైద్యుల పర్యవేక్షణలో ఉన్న ఆయన ప్రస్తుతం వేగంగా కోలుకోవడంతో బుధవారం వైద్యులు డిశ్చార్జ్ చేశారు.పవన్ కల్యాణ్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన వార్త తెలియడంతో జనసేన శ్రేణులు, కూటమి నేతలు మరియు అభిమానులు సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రబాబు సానుభూతిపరులు సిండికేట్‌గా ఏర్పడి రైతులను దోచుకుంటున్నారు: జగన్

- భీమవరంలో ఆక్వా రైతులతో జగన్ ముఖాముఖి
- ఫీడ్, సీడ్ రేట్లను చంద్రబాబు మనుషులే ఫైనల్ చేస్తారని విమర్శ
- చంద్రబాబు ప్రతి అడుగు మోసమేనని మండిపాటు



**భీమవరం,జూలై 15 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఆక్వా రంగం సమస్యల సుడిగుండంలో ఉందని, ఆక్వా రైతులు దీనావస్థలో ఉన్నారని వైసీపీ అధినేత జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. భీమవరంలో ఆక్వా రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన జగన్... ఇష్టానుసారం ఫీడ్ ధరలు పెంచుకుంటూ పోతున్నారని ఆరోపించారు. ధరల పెరుగుదలకు హేతుబద్ధత ఉండాలని, ఒక్క పంటకు కూడా గిట్టుబాటు ధర లేదని విమర్శించారు. దున్నపోతు మీద వాన పడినట్టు ప్రభుత్వం తీరు ఉందని విమర్శించారు. ఆక్వా రంగం ఐదు లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తుందని జగన్ తెలిపారు. చంద్రబాబు సానుభూతిపరులే సిండికేట్‌గా ఏర్పడి రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఫీడ్, సీడ్ రేట్లు చంద్రబాబు మనుషులే ఫైనల్ చేస్తారని, చంద్రబాబు సిండికేట్ రాష్ట్రాన్ని నడిపిస్తోందని ఎద్దేవా చేశారు. ఫీడ్ రేట్లు కేజీకి రూ.14 నుంచి 16కి ఎడాపెడా పెంచేశారని, ముష్టి వేసినట్టు కేజీకి రూ.2 తగ్గిస్తే సరిపోతుందా అని ప్రశ్నించారు. రేట్లు పెంచితే పెంచేస్తారని... రేట్లు తగ్గితే తగ్గించరా అని మండిపడ్డారు. వైసీపీ హయాంలో ఆక్వా రైతుల కోసం 'అప్సడా' ఏర్పాటు చేశామని... సీడ్, ఫీడ్, మార్కెటింగ్‌లో సమస్యలు వస్తే పరిష్కరించామని గుర్తు చేశారు. చంద్రబాబు వచ్చాక 'అప్సడా'ను నిర్వీర్యం చేశారని విమర్శించారు.

# ముద్రగడ పాడె మోసిన జగన్



**కిర్లంపూడి,జూలై 15 (వార్తాప్రభ) :** మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం భౌతిక కాయానికి వైసీపీ అధినేత జగన్ నివాళులర్పించారు. ముద్రగడ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన జగన్, కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ముద్రగడ పార్థివ దేహానికి రాజకీయ ప్రముఖులు, ప్రజలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి నివాళులర్పిస్తున్నారు. కాసేపటి క్రితం ముద్రగడ అంత్యక్రియలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముద్రగడ పాడెను జగన్, వైసీపీ కీలక నేత బొత్స సత్యనారాయణ మోశారు.

**IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION), VIJAYAWADA**

I.A. No. 794/2025
in
O.S. No. 327/2021

Between :
VELIVELA RAUL VIEKKO, S/o. Prashanth Kumar,
R/o. 20-244-1, Bramha Puram,
Machilipatnam, P.O. Chilakalapudi,
Krishna District, Andhra Pradesh – 521002.
---------Review Petitioner / Defendant
And
KONA BALAJI, S/o. Pedda Guravaiah,
Indian Hindu, aged about 44 years,
Private Employee, R/o. Ramavarappadu, Vijayawada.
---------Respondent / Plaintiff

PUBLIC NOTICE

Whereas the above matter is pending on the file of the Hon'ble I Additional Civil Judge (Junior Division), Vijayawada, and pursuant to the orders of the Hon'ble Court, this public notice is hereby issued.

Take notice that the matter is posted for hearing on 02-09-2026. The Respondent/Plaintiff is hereby required to appear before the Hon'ble Court either in person or through an Advocate and file counter/objections, if any, failing which the matter shall be heard and disposed of ex parte in accordance with law.

Advocates for the Review Petitioner / Defendant

**Y. Manoj Raja, V.Uday Kumar**
Advocates
Mobile: 9494639471
Place: Vijayawada

**CHANGE OF SPOUSE NAME IN PASSPORT**

I, KAKARA ANUSHA, holder of Indian Passport No. V4831967, issued at Visakhapatnam on 20/12/2021, hereby declare that the name of my husband/spouse has been inadvertently printed in my passport as "MUNEENDRA CHILLI".

The correct name of my husband/spouse is "MUNENDRA CHILLI".

Therefore, "MUNEENDRA CHILLI" and "MUNENDRA CHILLI" refer to one and the same person. This publication is made for the purpose of correction of the spouse's name in my passport and for all official records.

Sd/-
**KAKARA ANUSHA**
Passport No.: V4831967
Date: 15/07/2026

**పాస్‌పోర్టులో పేరు సవరణ ప్రకటన**

నా పేరు కాకర అనూష (KAKARA ANUSHA), భారతీయ పాస్‌పోర్టు నెం. V4831967 కలిగి ఉన్నాను. నా పాస్-పోర్టులో జీవిత భాగస్వామి పేరు పొరపాటున "మునీంద్ర చిల్లి (MUNEENDRA CHILLI) అని ముద్రించబడింది.

నా జీవిత భాగస్వామి యొక్క సరైన పేరు "మునేంద్ర చిల్లి (MUNENDRA CHILLI)

అందువల్ల "మునీంద్ర చిల్లి (MUNEENDRA CHILLI) మరియు "మునేంద్ర చిల్లి (MUNENDRA CHILLI) ఒకే వ్యక్తిని సూచిస్తాయి. పాస్‌పోర్టులో జీవిత భాగస్వామి పేరులో అదనంగా ఉన్న "E" అక్షరాన్ని తొలగించి, "MUNENDRA CHILLI"గా సవరించుటకై ఈ ప్రకటన విడుదల చేయబడింది.

సంతకం : **కాకర అనూష**
పాస్‌పోర్టు నెం.: V4831967
తేదీ: 16-07-2026

# పేద విద్యార్థికి లాప్ టాప్ బహూకరణ



**గుంటూరు, జూలై 15 (వార్తాప్రభ) :** గుంటూరులో జరిగిన ఒక కార్యక్రమంలో గ్లోబల్ డయాగ్నొస్టిక్ అధినేత మరియు క్యారీస్ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మద్ది కాయల వెంకట లక్ష్మణ్, బి. మోహన్ శ్రీ చరణ్ అనే పేద బీటెక్ విద్యార్థికి బీసీ ఉద్యోగ సంఘ నాయకులు దాసరి శివకుమార్ సమక్షంలో ప్రముఖ వైద్యులు డా. ఆలా వెంకటేశ్వర్లు చేతులమీదగా ల్యాప్ టాప్ అందజేశారు. ఈ సందర్భంగా దాసరి శివకుమార్ మాట్లాడుతూ ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు పేదరికం అడ్డు కాకూడదని అన్నారు. డా. ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వెంకట్ లక్ష్మణ్ చేస్తున్న సామాజిక సేవ అందరికీ ఆదర్శనీయమని, సామాజిక అసమానతను తొలగించటానికి ప్రతి ఒక్కరు పూనుకోవాలని పేర్కొన్నారు. తనకు రూ.85,000 విలువైన లాప్ టాప్ బహూకరించిన మద్ది కాయల వెంకట లక్ష్మణ్ కి విద్యార్థి మోహన్ శ్రీ చరణ్ కృతజ్ఞతలు తెలియజేశారు. చిన్న వయసులోనే సేవా తత్పరత తో ఎదుగుతున్న మద్ది కాయల వెంకట్ లక్ష్మణ్ యువతకు స్ఫూర్తి దాయకులని పలువురు పేర్కొన్నారు.

# ముద్రగడ లేని లోటు తీర్చలేనిది: కోడేబోయిన బాబి నివాళి



**హనుమాన్‌జంక్షన్,జూలై 15 (వార్తాప్రభ) :** కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం అకాల మరణం పట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, వీరవల్లి కాపు జేఏసీ నాయకుడు కోడేబోయిన బాబి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ముద్రగడ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాపు జాతి హక్కుల సాధన కోసం జీవితాంతం ఉద్యమించి, కాపులను బీసీల్లో చేర్చాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి సమస్యలను తీసుకెళ్లిన అంకితభావం కలిగిన నాయకుడు ముద్రగడ పద్మనాభమని కొనియాడారు. ఆయన మరణం రాష్ట్రంలోని కాపు సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. ముద్రగడ పద్మనాభం ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించినవారమవుతామని బాబి అన్నారు. సంతాపం తెలిపిన వారిలో వీరవల్లి కాపు సంఘం జేఏసీ నాయకులు దారపురెడ్డి వెంకటకృష్ణారావు, తోట సుధీర్, బొండాడ హనుమాన్, బరగడ రమణ, బుగ్గ పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ మెడికల్ కాలేజీ వద్ద ఫుట్ బ్రిడ్జి నిర్మించాలి




**గన్నవరం,జూలై 15 (వార్తాప్రభ) :** చిన అవుటపల్లిలోని డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజీ వద్ద జాతీయ రహదారిపై తక్షణమే ఫుట్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం స్థానికులు, విద్యార్థులు, రోగుల బంధువులతో కలిసి విస్తృత సంతకాల సేకరణ చేపట్టారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కళ్ళం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ప్రతిరోజూ వేలాది మంది రోగులు, విద్యార్థులు రహదారి దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సరైన క్రాసింగ్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే ఫుట్ బ్రిడ్జి లేదా అండర్‌పాస్ నిర్మించాలని డిమాండ్ చేశారు. సేకరించిన సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్, ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు అందజేయనున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# క్లోరిన్ కలిపిన తాగునీరు సురక్షితం - జల జీవన్ మిషన్ అవగాహన సదస్సు



**తిరువూరు,జూలై 15 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జల జీవన్ మిషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రజలకు క్లోరిన్ కలిపిన తాగునీటి వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, తాగునీటిలో నిర్ణీత మోతాదులో క్లోరిన్ కలపడం వల్ల నీటిలో ఉండే హానికరమైన బ్యాక్టీరియా, వైరస్‌లు నశించి నీరు సురక్షితంగా మారుతుందని తెలిపారు. క్లోరిన్ కలిపిన నీటిని తాగడం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవని, ప్రజలు అపోహలను నమ్మకుండా నిర్భయంగా వినియోగించాలని సూచించారు. వర్షాకాలంలో నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించడంలో క్లోరినేషన్ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. గ్రామాల్లో ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించడం జల జీవన్ మిషన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ అధికారులు, జల జీవన్ మిషన్ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ నీటి సరఫరా సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సమగ్ర హోమియో క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరం



**అమలాపురం,జూలై 15 (వార్తాప్రభ) :** సమగ్ర హోమియో క్లినిక్ ఆధ్వర్యంలో ఏ.పీ.ఎస్.ఆర్.టి.సి. అమలాపురం డిపో ఉద్యోగుల కోసం ఉచిత హోమియో వైద్య శిబిరం బుధవారం డిపో ప్రాంగణంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ఏ.పీఎస్.ఆర్.టి.సి. డిపో మేనేజర్ డి.ఎల్. ఎన్.శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇటువంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్యారేజ్ ఇంచార్జి దేవి , ట్రాఫిక్ ఇంచార్జి ప్రతిభ , ఓ.పి.ఆర్.ఎస్. ఇంచార్జి వరహాల బాబు పాల్గొన్న ఈశిబిరంలో అమలాపురం పట్టణానికి చెందిన ప్రముఖ హోమియో వైద్యులు డా.విస్సా ఎస్. దయానిధి, ఎం.డి. (హోమియో) ఉద్యోగులను పరీక్షించి,వారి ఆరోగ్య సమస్యలకు తగిన వైద్య సలహాలు అందించి, అవసరమైన హోమియో మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఇటువంటి ఆరోగ్య కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగించనున్నట్లు సమగ్ర హోమియో క్లినిక్ వైద్యులు డా. విస్సా .ఎస్. దయానిధి తెలిపారు.ఈ సందర్భంగా డా. విస్సా .ఎస్. దయానిధి మాట్లాడుతూ, ఉద్యోగుల్లో పెరుగుతున్న జీవనశైలి సంబంధిత వ్యాధులు,కీళ్ల నొప్పులు,అలర్జీలు, జీర్ణకోశ సమస్యలు, మధుమేహం, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స తీసుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.హోమియోపతి వైద్యం సురక్షితమైనది, దుష్ప్రభావాలు తక్కువగా ఉండటంతో పాటు అనేక వ్యాధుల నిర్వహణలో మంచి ఫలితాలను అందిస్తుందని వివరించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం, క్రమం తప్పని వ్యాయామంతో పాటు సమయానుకూల వైద్య పరీక్షలు ప్రతి ఒక్కరికీ అవసరమని సూచించారు.

# స్వర్గీయ ముద్రగడ పద్మనాభం మరణం రాష్ట్రానికి తీరని లోటు

● భౌతికకాయానికి నివాళులర్పించిన మంత్రులు వాసంశెట్టి సుభాష్, కందుల దుర్గేష్



**కిర్లంపూడి,జూలై 15 (వార్తాప్రభ) :** కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు ముద్రగడ మరణం రాష్ట్ర రాజకీయాలకు, సామాజిక ఉద్యమాలకు తీరని లోటని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా కిర్లంపూడిలో ముద్రగడ పద్మనాభం భౌతికకాయానికి నివాళులర్పించిన అనంతరం మంత్రులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన నాయకుడిగా, విలువలతో కూడిన రాజకీయాలకు ప్రతీకగా నిలిచిన వ్యక్తిగా ముద్రగడ పద్మనాభం చిరస్మరణీయులుగా నిలిచిపోతారని అన్నారు.1978లో తొలిసారిగా శాసనసభ్యుడిగా ఎన్నికైన ఆయన నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, కాకినాడ లోక్‌సభ సభ్యుడిగా ప్రజలకు సేవలందించారని గుర్తు చేశారు. ప్రజల హక్కుల సాధన కోసం, ముఖ్యంగా కాపు సమాజ అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి విశేషమని కొనియాడారు.సుదీర్ఘ రాజకీయ అనుభవం,నిబద్ధత, ప్రజా సేవ పట్ల అంకితభావం కలిగిన ముద్రగడ పద్మనాభం మరణం బాధాకరమైన సంఘటన అని మంత్రి సుభాష్ అన్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నాయకుడిగా ఆయన ఎల్లప్పుడూ ప్రజల హృదయాల్లో నిలిచి ఉంటారని పేర్కొన్నారు.మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన నాయకుడని, ఆయన సేవలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ఆయన చేసిన కృషిని ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు. స్వర్గీయ ముద్రగడ పద్మనాభం ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, ఆయన సతీమణి, కుమారులు,కుమార్తె, కుటుంబ సభ్యులు, అభిమానులు, మద్దతుదారులకు మంత్రులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, కాపు సంఘాల నేతలు, ప్రజలు, ముద్రగడ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించారు.

# నేడే కేసన జన్మదినం-బీసీలకు పండగ రోజు : జాడి శ్వేత



**గిద్దలూరు, జూలై 15 (వార్తాప్రభ) :** వెనుకబడిన తరగతులకు చెందిన బీసీల హక్కుల సాధన కోసం నిరంతరం గల్లీ నుండి ఢిల్లీ వరకు అనేక ఉద్యమాలు-పోరాటాలు నిర్వహించే ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు” బీసీ బంధు కేసన శంకరరావు “ వారి జన్మదినమైన జూలై 15,బీసీ కులాల వారందరికీ పండుగ రోజంటూ రాష్ట్ర మహిళా ప్రధన కార్యదర్శి జాడి శ్వేత అన్నారు. ఈరోజు స్థానిక గిద్దలూరులోని మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో పలువురు బీసీ నాయకులతో కలిసి కేకును కట్ చేస్తూ,కేసన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ ఆ మేరకు వారిని కొనియాడారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశం లో జాడి శ్వేత మాట్లాడుతూ,కేసన రాష్ట్రవ్యాప్తంగా సంఘ నిర్మాణ విస్తృతుల కోసం, బీసీలలో సంఘ చైతన్యం పెంచేందుకు,హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఆపదలో ఉండి, సమస్యల వలయంలో చిక్కుకొని బాధించబడే ప్రతి ఒక్క బీసీని ఆదుకోవాలని వారు కోరుతుంటారన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే-డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాటలో పయనిస్తూ, పేదలు-బడుగుల పక్షపాతిగా,వారి సంక్షేమం-అభివృద్ధిలే లక్ష్యంగా కృషి చేసే బీసీల ఆత్మబంధువు శంకరరావు అన్నారు. అరెస్టులకు-జైళ్లకు తలొగ్గని పోరాట యోధుడు-ధీరోదాత్తుడు వారన్నారు. అట్టి మన రాష్ట్ర అధ్యక్షుల వారి జన్మదినం సందర్భంగా ఈరోజు అనేక సేవా-సంక్షేమ- వితరణ కార్యక్రమాలను చేపట్టామన్నారు. జనగణనలో సమగ్ర బీసీ కుల గణన జరపాలని,జనాభా దామాషా మేరకు స్థానిక సంస్థలు-మహిళా రిజర్వేషన్లు-చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు ఉండాలని వారు పోరాడుతున్నారన్నారు. రాష్ట్ర ఎన్డీఏ కూటమి ఎన్నికల వాగ్దానాలైన రక్షణ చట్టం, 50 ఏళ్లకే వృద్ధాప్య పెన్షన్, స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్ల కోసం నిరంతరం ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉన్నారన్నారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ల కోసం,బీసీ యువత అభివృద్ధికి ప్రధాన ఆటంకంగా ఉన్న క్రిమిలేయర్ ఎత్తివేయాలని,ఎస్సీ,ఎస్టీల వలనే బీసీ పారిశ్రామికవేత్తలకు రాయితీల నిచ్చి ప్రోత్సహించాలని,ఇలా అనేక అంశాలపై వారు నిరంతరం ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తూ, క్షేత్రస్థాయిలో ఉద్యమిస్తున్నారన్నారు.అట్టి మన రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు వారి ఆశయాలు-లక్ష్యాల సాధన కోసం బీసీలందరూ వారి జన్మదినం సందర్భంగా ప్రతినబూనాలని జాడి శ్వేత పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో 139 కులాల రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఓ.వెంకటయ్య యాదవ్,రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ జె.బాలయ్య యాదవ్,గిద్దలూరు పట్టణ బి.సి.సంక్షేమ సంఘం అధ్యక్షుడు అద్దంకి. మధుసూధనరావు,శాలివాహన సంఘము నాయకులు స్వర్ణపాటి.సాయికృష్ణ,నాగేళ్ల. వెంకటమోహన్, సాయి, విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్.సురభయ్య ,రజక సంఘం మాజీ కౌన్సిలర్ పాలకవీటి. బాలచెన్నయ్య,వైస్ ప్రెసిడెంట్ అలసందల.పాండు, పలువురు బీసీ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

# నిర్లక్ష్యం చేయరాని థైరాయిడ్ సమస్య -- హైపోథైరాయిడిజం: డాక్టర్ సమరం




**విజయవాడ,జూలై 15 (వార్తాప్రభ)** :భారతదేశంలో ప్రతి పది మందిలో ఒకరు హైపోథైరాయిడిజం సమస్యతో బాధపడుతున్నారని, పురుషులతో పోలిస్తే మహిళల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోందని ప్రముఖ వైద్యులు డాక్టర్ సమరం తెలిపారు. సాధారణ రక్త పరీక్షల ద్వారా ఈ వ్యాధిని సులభంగా గుర్తించి, సరైన చికిత్స తీసుకుంటే పూర్తిగా నియంత్రణలో ఉంచవచ్చని ఆయన పేర్కొన్నారు. వాసవ్య నర్సింగ్ హోంలో శ్రీ డి. రవికుమార్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన ఆరోగ్య సదస్సులో “హైపోథైరాయిడిజం” అంశంపై డాక్టర్ సమరం ప్రసంగించారు. మెడ ముందు భాగంలో ఉండే సీతాకోకచిలుక ఆకారంలోని థైరాయిడ్ గ్రంథి ఉత్పత్తి చేసే థైరాక్సిన్ (టీ4), ట్రైఐయోడోథైరోనిన్ (టీ3) హార్మోన్లు శరీర జీవక్రియలు, గుండె పనితీరు, మెదడు, కండరాలు, శరీర ఉష్ణోగ్రత, శక్తి వినియోగాన్ని నియంత్రిస్తాయని చెప్పారు. ఈ హార్మోన్లు తగినంతగా ఉత్పత్తి కాకపోవడాన్ని హైపోథైరాయిడిజంగా పేర్కొన్నారు. ఆటో ఇమ్యూన్ వ్యాధులు, అయోడిన్ లోపం లేదా అధికంగా తీసుకోవడం, థైరాయిడ్ శస్త్రచికిత్స, రేడియో అయోడిన్ చికిత్స, కొన్ని మందుల దుష్ప్రభావాలు, పుట్టుకతోనే థైరాయిడ్ లోపం, కుటుంబంలో ఈ వ్యాధి చరిత్ర ఉండటం వంటి కారణాల వల్ల హైపోథైరాయిడిజం వచ్చే అవకాశాలు ఉంటాయని వివరించారు. అలసట, నిద్రమత్తు, బరువు పెరగడం, చలిని తట్టుకోలేకపోవడం, మలబద్ధకం, ముఖం, కాళ్లు ఉబ్బడం, చర్మం పొడిబారడం, జుట్టు రాలిపోవడం, గొంతు బొంగురుగా మారడం, జ్ఞాపకశక్తి తగ్గడం, ఏకాగ్రత లోపించడం, డిప్రెషన్, మహిళల్లో నెలసరి అవకతవకలు, గర్భం ధరించడంలో ఇబ్బందులు, పురుషుల్లో లైంగిక ఆసక్తి తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. టీఎస్హెచ్, ఫ్రీ టీ4, అవసరమైతే ఫ్రీ టీ3, థైరాయిడ్ యాంటీబాడీ పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చని తెలిపారు. గర్భిణుల్లో థైరాయిడ్ హార్మోన్ లోపం తల్లి ఆరోగ్యంతో పాటు గర్భస్థ శిశువు మెదడు ఎదుగుదలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉన్నందున, వైద్యుల సలహా మేరకు పరీక్షలు చేయించుకుని చికిత్స పొందాలని సూచించారు. హైపోథైరాయిడిజం ఉన్నవారు లివోథైరాక్సిన్ మాత్రను ప్రతిరోజూ ఉదయం పరగడుపున వైద్యుల సూచన మేరకు తీసుకోవాలని, వైద్యుల సలహా లేకుండా మందులను ఆపడం లేదా మోతాదును మార్చడం చేయకూడదని హెచ్చరించారు. చాలా మందికి ఈ చికిత్స జీవితాంతం అవసరమవుతుందని చెప్పారు. సమతుల ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, బరువు నియంత్రణ, అవసరమైన వారు అయోడిన్ కలిగిన ఉప్పు వినియోగం వంటి జీవనశైలి మార్పులు కూడా వ్యాధి నియంత్రణలో కీలకమని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, గర్భిణులు, కుటుంబంలో థైరాయిడ్ సమస్యల చరిత్ర ఉన్నవారు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం సదస్సులో పాల్గొన్న వారి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి సందేహాలను నివృత్తి చేశారు.

# మద్దాయికుంట జెడ్పీ హైస్కూల్‌లో దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్,జూలై 15 (వార్తాప్రభ) :** మద్దాయికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతి వేడుకలను ప్రధానోపాధ్యాయులు దారపరెడ్డి భాస్కరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాబాయి దేశ్‌ముఖ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడిచిన దుర్గాబాయి దేశ్‌ముఖ్ 1930 ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని బ్రిటిష్ పాలకులను ధైర్యంగా ఎదిరించి జైలు జీవితం అనుభవించారని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి న్యాయవాదిగా రాణించడంతో పాటు ప్రణాళికా సంఘ సభ్యురాలిగా, రాజ్యాంగ సభ సభ్యురాలిగా సేవలందించారని గుర్తు చేశారు. మహిళల అభ్యున్నతి కోసం ఆంధ్ర మహిళా సభను స్థాపించి సమాజ సేవలో విశిష్ట పాత్ర పోషించారని పేర్కొన్నారు. 1923లో కాకినాడలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ మహాసభలకు విచ్చేసిన జవహర్‌లాల్ నెహ్రూను గేట్ పాస్ అడిగిన ఆమె ధైర్యసాహసాలు నేటి యువతకు ఆదర్శమని అన్నారు. విద్యార్థులు దుర్గాబాయి దేశ్‌ముఖ్ దేశభక్తి, సేవాభావం, ధైర్యాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు పి. నాగేంద్రరావు పాల్గొన్నారు.

# గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**తిరువూరు,జూలై 15 (వార్తాప్రభ) :** తిరువూరు మండలంలోని ఆంజనేయ పురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి పద్మ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో వరి నారుమడుల్లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు సూచించారు. వరి నారుమడులు నేటి ఎప్పటికీ గుర్రై వడలిపోతున్నట్లయితే రసాయన ఎరువులను వెదజల్లడానికి బదులు 19-191-19, 13-0-45, నానో యూరియా వంటి లిక్విడ్ రూపంలో ఉన్న ఎరువులను స్ప్రే చేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ద్రవ జీవామృతం తయారు చేసుకుని నారుమడి లో స్ప్రే చేయడం కానీ నారుమడిలో నీరు పెట్టేటప్పుడు నీటితో పాటు ద్రవ జీవామృతం పారించడం గాని చేయవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్కే సిబ్బంది రత్నజ్యోతి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణిగా డా. కె. అనిత బాధ్యతలు స్వీకరణ



**కాకినాడ,జూలై 15 (వార్తాప్రభ) :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణిగా డాక్టర్. కె.అనిత బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకు శ్రీకాకుళం ఇంచార్జి డిఎండహెఓ గా బాధ్యతలు నిర్వహిస్తు పదోన్నతిపై కాకినాడ జిల్లాకు వచ్చారు.వైద్య రంగంలో ఆమెకు సుదీర్ఘ అనుభవం ఉంది. గతంలో కాకినాడ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో వైద్యాధికారిణిగా బాధ్యతలు నిర్వహించారు.1998-99సంవత్సరంలో ఏలేశ్వరం మెడికల్ ఆఫీసర్,1999-2002పిఠాపురం మెడికల్ ఆఫీసర్,2002-2004కాకినాడ జిజిహెచ్,2004-2010 పిఠాపురం మెడికల్ ఆఫీసర్, రావికంపాడు పీహెచ్సి,2010-2013 మరోసారి పిఠాపురం మెడికల్ ఆఫీసర్,2013-2014 డిప్యూటీ సివిల్ సర్జన్ గా పి.గన్నవరం,2014-2017జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి,2017-2021పెదపూడి పీహెచ్సి సూపరింటెంట్,2021-2025కాకినాడ జిజిహెచ్ డిప్యూటీ సివిల్ సర్జన్, ఆర్ఎమ్ఓగా బాధ్యతలు నిర్వహించారు.2025నుండి శ్రీకాకుళం జిజిహెచ్ సీఎస్ ఆర్ఎమ్ఓగా బదిలీపై వెళ్ళి,ఇంచార్జి డిఎండహెచ్ఓ గా విధులు నిర్వహించారు. కాకినాడ జిల్లాకు పూర్తి స్థాయి డిఎండహెచ్ఓ గా బదిలీపై వచ్చారు.వైద్య అధికారిణిగా జిల్లా ఆరోగ్య పరిస్థితులు, సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, జిల్లా కలెక్టర్ సూచనలతో, సహచర అధికారులు, సిబ్బంది సమన్వయంతో జిల్లా ప్రజల ఆరోగ్య రక్షణ కు పని చేస్తానని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన డా.అనితను కార్యాలయం సిబ్బంది, పలువురు వైద్య అధికారులు అభినందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హరేందిరప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఆషాఢ సారె తో శ్రీ తిరుపతమ్మ అమ్మ వారికి ప్రత్యేక పూజలు...







**పెనుగంచిప్రోలు,జూలై 15 (వార్తాప్రభ) :** ఆషాఢ మాసం సందర్భంగా పెనుగంచిప్రోలు శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి కీ మరియు పరివార దేవతల కు దేవస్థానం లో ప్రత్యేక ఆషాఢ సారె సమర్పించారు,ప్రతి ఏడాది సంప్రదాయం ప్రకారం దేవస్థానం సిబ్బంది తరపున తొలి సారె సమర్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు, భక్తి, శ్రద్ధ లతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేవాలయ వివిధ శాఖల సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొని అత్యంత వైభవంగా సారె అందజేశారు. అనంతరం అమ్మ వారి ఆశీస్సులు పొందారు..

# గెలుపే లక్ష్యంగా ఉప్పు నిప్పులు ఒకటవుతున్న వేళ!




**విస్సన్నపేట,జూలై 15 (వార్తాప్రభ) :** రాజకీయాలలో శాశ్వత శత్రువులు శాశ్వత మిత్రులు అంటూ ఎవరు ఉండరని క్షణం క్షణానికి ఎన్నికల ముందు కులం మతం రాజకీయ సమీకరణ లతో గ్రామీణ ప్రాంతాలలో మారే పరిస్థితి ఉంటుందని సర్వత్రా వినిపిస్తుంది. అక్టోబర్, నవంబర్ నెలలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే పరిస్థితి ఉన్నందున గతంలో టీ కప్పులో తుఫాను వంటి స్పర్ధలతో దూరంగా ఉన్నా వైరి వర్గాలను సైతం కలుపుకుంటూ గెలుపే లక్ష్యంగా ఒక రాజకీయ పార్టీ వర్గ విభేదాలు లేకుండా ఒకే గొడుగు కిందకు తీసుకు వస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం అందుతుంది. గ్రామీణ ప్రాంతాలలో వార్డులలో గెలవాలంటే ఒక ఓటు కూడా కౌంట్ అవుతుంది కనుక ఇప్పటివరకు ఎడమొహం పెడమొహంగా ఉన్నవాళ్లు కూడా అన్ని గ్రామ పంచాయతీలు గెలిచేందుకు ఒక రాజకీయ పార్టీ ఇప్పటికే శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది.

## దివ్యాంగులకు సేవచేసే అవకాశం జీవితం మహాభాగ్యం- కూనంనేని





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం,దివ్యాంగులకు సేవచేసే అవకాశం జీవితం లో మహాభాగ్యమని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు బుధవారం 100 మంది దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ చేస్తూ అన్నారు . అనంతరం ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సర్వశిక్షాభియాన్ మరియు అలింకో ఆధ్వర్యం లో దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాల పంపిణీ చేస్తున్న సంస్థ వారిని అభినందించారు దివ్యాంగులకు మనం చేసే సేవ చాలా తక్కువ అని , వారి చేయూతకు అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు 0.కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ దైవసమానులైన దివ్యాంగులకు ఉచితంగా ప్రభుత్వం మరియు అలింకో అందిస్తున్న ఈ సేవలను మరింత విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు . స్థానిక కార్పొరేటర్ ఆకాంక్ష , కొత్తగూడెం చుంచుపల్లి , సుజాతనగర్ , లక్ష్మీదేవిపల్లి పాల్వంచ మండలాల మండల్ విద్యా శాఖాధికారులు , ఎంఈఓ మధురవాణి శ్రీరామ్ దివ్యాంగవిద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రతకు ప్రత్యేక “ట్రాఫిక్ మేనేజ్మెంట్ , రోడ్ సేఫ్టీ బ్యూరో” ఏర్పాటు దిశగా చర్యలు

**- పోలీసు ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన డిజిపి సి వి ఆనంద్**





**హైదరాబాద్, జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా నియంత్రించి, రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయడానికి ప్రత్యేక “ ట్రాఫిక్ మేనేజ్మెంట్ ఒ రోడ్ సేఫ్టీ బ్యూరో” ఏర్పాటు దిశగా తెలంగాణ పోలీస్ శాఖ చర్యలు ప్రారంభించింది. ఈ రోడ్డు భద్రతపై ఈ నూతన సంస్థ ఏర్పాటు గురించి బుధ వారం రోజున డీజీపీ సి.వి. ఆనంద్ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ట్రాఫిక్ నియంత్రణ మరియు రోడ్డు భద్రత సంస్థ నిర్మాణం, విధులు, సిబ్బంది, సంస్థ చేపట్టాల్సిన చర్యలు, చట్టపరమైన అంశాలు, పరిపాలనా విధానాలపై డీజీపీ ఉన్నతాధికారులతో చర్చించారు. ప్రస్తుత పరిస్థితులు, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, కేంద్ర ప్రభుత్వ నిబంధనలు, రోడ్డు భద్రతకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు (జీవోలు) తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. రోడ్ సేఫ్టీ బ్యూరో బలోపేతం చేయడం, సంబంధిత శాఖలతో సమన్వయం పెంచడం, ప్రజల్లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించడం వంటి అంశాలపై కార్యాచరణ రూపొందించాలని, మరో సారి పోలీస్ అధికారుల తో సమావేశం కూడా నిర్వహించనున్నట్లు డీజీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిజిపి సి వి ఆనంద్ తో పాటుగా, డి జి (ఆర్గనైజేషన్) స్వాతి లక్రా, రోడ్ భద్రత విభాగం ఐ జి రమేష్ నాయుడు, ఐ జి (పి ఒ ఎల్) గజరావు భూపాల్, జాయింట్ సిపిలు సన్ ప్రీత్ సింగ్ సింగ్, జోయల్ డేవిస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి ప్రజా సమస్యలు తీసుకెళ్లి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తా.

**బిజెపి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి,జులై 15 (వార్తాప్రభ)**:కొండాపూర్ డివిజన్ ప్రేమ్‌నగర్ బి-బ్లాక్ కాలనీలో డ్రైనేజ్, నాలా సమస్యలను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ పరిశీలించారు.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ,నాలా మళ్లింపు, పూడికతీతలు లేకపోవడంతో డ్రైనేజ్ నీరు బోర్‌వెల్‌లలో కలుషితమై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ సమస్యలను ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కర్ణాటక పుణ్యక్షేత్రాల యాత్రకు సూపర్ లగ్జరీ బస్సు ప్రారంభం!!

**● భక్తుల కోసం ప్రత్యేక ఆధ్యాత్మిక యాత్రలకు ఆర్టీసీ శ్రీకారం ● 30 మంది బృందాలకు ప్రత్యేక బస్సు సౌకర్యం ● గోదావరిఖని డిపో మేనేజర్ కవిత**



**పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 15 (వార్తాప్రభ)**:కర్ణాటక పుణ్యక్షేత్రాల దర్శనానికి భక్తులకు మరింత సౌకర్యం కల్పించేలా ఆర్టీసీ ప్రత్యేక యాత్రలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో భాగంగా కర్ణాటక ప్రముఖ పుణ్యక్షేత్రాల సందర్శన కోసం ఏర్పాటు చేసిన సూపర్ లగ్జరీ ప్రత్యేక బస్సును స్థానిక డిపోలో బుధవారం డిపో మేనేజర్ కవిత జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్సుకు ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడిన ఆమె, భక్తులు ఎలాంటి అసౌకర్యం లేకుండా సురక్షితంగా, సౌకర్యవంతంగా పుణ్యక్షేత్రాలను దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఈ ప్రత్యేక యాత్రకు కో-ఆర్డినేటర్‌గా రాజిరెడ్డి సేవలు అందిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడా భక్తుల కోసం మరిన్ని ఆధ్యాత్మిక యాత్రలతో పాటు విజ్ఞాన, విహార యాత్రలను నిర్వహించేందుకు ఆర్టీసీ సిద్ధంగా ఉందన్నారు. ఆసక్తి గల ప్రయాణికులు పూర్తి వివరాల కోసం 7013504982, 7382847596 నంబర్లను సంప్రదించాలని సూచించారు. అలాగే 30 మంది లేదా అంతకంటే ఎక్కువ మంది బృందంగా ఉంటే వారు కోరుకున్న ప్రదేశాలకు, కోరుకున్న ప్రాంతం నుంచే సూపర్ లగ్జరీ లేదా రాజధాని బస్సులను ప్రత్యేకంగా అందుబాటులో ఉంచే సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. ఈ అవకాశాన్ని భక్తులు, విద్యాసంస్థలు, సంఘాలు, వివిధ సంస్థలు వినియోగించుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, ప్రయాణికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే!!

**● పుస్తకాల పంపిణీ.. విద్యార్థుల సమస్యలపై ఆరా ● హాస్టల్, భోజనశాల వసతులు పరిశీలన ● నాణ్యమైన విద్యకు అన్ని వసతులు కల్పిస్తాం-రాజ్ ఠాకూర్**





**పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 15 (వార్తాప్రభ)**:రామగుండం నియోజకవర్గ అభివృద్ధితో పాటు విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్న ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ బుధవారం గోదావరిఖని ఆర్ఎఫ్‌సీఎల్ రోడ్ శాంతినగర్‌లోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ (రామగుండం బాయ్స్--1)ను సందర్శించారు. కళాశాలకు చేరుకున్న ఎమ్మెల్యేకు అధ్యాపకులు, అధికారులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను పంపిణీ చేసిన ఆయన, చదువుపై పూర్తి దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనశాలలో కూర్చొని మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులతో ఒకే వరుసలో భోజనం చేస్తూ ఆహారం నాణ్యత, మెనూ, వసతులపై ఆరా తీశారు. భోజనం అనంతరం విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించిన ఎమ్మెల్యే, “భోజనం బాగుందా? హాస్టల్, చదువు లేదా ఇతర సౌకర్యాలకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే ఎలాంటి సంకోచం లేకుండా చెప్పండి” అని కోరారు. విద్యార్థులు చెప్పిన సమస్యలను శ్రద్ధగా విన్న ఆయన, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం కళాశాలలోని తరగతి గదులు, వసతి గృహాలు, భోజనశాల, తాగునీటి సౌకర్యం, పరిశుభ్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు బలోపేతమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వారు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని విధాలా సహకారం అందిస్తామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు.

# కిషన్ రెడ్డి ‘భరోసా యాత్ర’పై కోరుకంటి ఫైర్!!

**● కార్మికులకు మిగిలింది నిరాశే ● సొంత పార్టీ శ్రేణులకే భరోసా.. కార్మికులకు శఠగోపం ● 12వ వేజ్ బోర్డు, మెడికల్ బోర్డుపై ఊసేది? ● కేవలం రాజకీయాల కోసమే భరోసా యాత్ర**




**పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 15 (వార్తాప్రభ)**:గోదావరిఖని చౌరస్తాలోని టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో బుధవారం నాడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డితో కలిసి పాల్గొని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కిషన్ రెడ్డి చేపట్టిన భరోసా యాత్ర ద్వారా కార్మికులు ఎదుర్కొంటున్న అనేక తీవ్రమైన సమస్యలు పరిష్కారం అవుతాయని సింగరేణి యాజమాన్యం, కార్మికవర్గం ఎంతో ఆశగా ఎదురుచూసిందని స్పష్టం చేశారు. కానీ, కార్మికుల ఆశలపై కేంద్ర మంత్రి నీళ్లు చల్లారని, ఆయన యాత్రతో కార్మికవర్గానికి తీవ్ర నిరాశే ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి కార్మికులకు సంబంధించిన అత్యంత కీలకమైన 12వ వేజ్ బోర్డు అమలుపై కానీ, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో నిలిచిపోయిన మెడికల్ బోర్డు పునరుద్ధరణపై కానీ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదన్నారు. అలాగే, కార్మికుల పారితోషికాలు, పేర్క్ పై విధిస్తున్న ఇన్కమ్ టాక్స్ రద్దుపై కేంద్ర మంత్రి ఏవైనా సానుకూల ప్రకటనలు చేస్తారని లేదా యాజమాన్యాన్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తారని కార్మికులు వేయికళ్లతో ఎదురుచూశారన్నారు. అయితే, కార్మికుల ప్రయోజనాల గురించి మాట్లాడకుండా, కార్మికవర్గంలో ఎలాంటి భరోసా కల్పించకుండా ఈ యాత్ర ముగిసిందని విమర్శించారు. కిషన్ రెడ్డి భరోసా యాత్ర కార్మికులకు ఎలాంటి మేలు చేయకపోగా, కేవలం వారి సొంత పార్టీ శ్రేణులకు, నాయకులకు మాత్రమే భరోసా కల్పించుకోవడానికి పరిమితమైందని ఆయన ఎద్దేవా చేశారు. కార్మికుల సమస్యలను గాలికొదిలేసి రాజకీయ ప్రయోజనాల కోసం యాత్రలు చేయడం సరికాదని హితవు పలికారు. సింగరేణి కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని, కేంద్రం తక్షణమే కార్మికుల డిమాండ్లపై స్పందించి 12వ వేజ్ బోర్డు, మెడికల్ బోర్డు మరియు ఇన్కమ్ టాక్స్ రద్దుపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు.

# ఎన్‌టీపీసీలో ఆర్.ఈ.డి. అజయ్ శర్మ పర్యటన!!

**ప్లాంట్ల పనితీరుపై అధికారులతో సమీక్ష యువ అధికారులకు ప్రోత్సాహపు సూచనలు**





**పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 15 (వార్తాప్రభ)**: ఎన్‌టీపీసీ దక్షిణ ప్రాంత ప్రాంతీయ కార్యనిర్వాహక డైరెక్టర్ (రీజనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ - సౌత్) అజయ్ శర్మ బుధవారం ఎన్‌టీపీసీ రామగుండం, తెలంగాణ ప్రాజెక్టులను సందర్శించి ఉత్పత్తి, నిర్వహణ, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అనంత శక్తి అతిథి గృహానికి చేరుకున్న ఆయనకు ఎన్‌టీపీసీ రామగుండం, తెలంగాణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ చందన్ కుమార్ సమంత, తెలంగాణ సీజీఎం (ఓ అండ్ ఎం), జనరల్ మేనేజర్లు, వివిధ విభాగాధిపతులు, సీనియర్ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జనరల్ మేనేజర్లు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో ప్లాంట్ల నిర్వహణ, ఉత్పత్తి సామర్థ్యం, సాంకేతిక పురోగతి, వ్యూహాత్మక కార్యాచరణలపై సవివరంగా చర్చించారు. అనంతరం రామగుండం ప్లాంట్ యూనిట్-3, యూనిట్-7, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ , సీ-బ్రిక్ తయారీ కేంద్రాన్ని పరిశీలించి కొనసాగుతున్న కార్యక్రమాలను సమీక్షించారు. తెలంగాణ స్టేజ్-1, స్టేజ్-2 ప్రాంతాలను సందర్శించి విద్యుత్ ఉత్పత్తి యూనిట్ల పనితీరు, కీలక ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించారు. తెలంగాణ ఓ అండ్ ఎం కాన్ఫరెన్స్ హాల్‌లో యువ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమైన అజయ్ శర్మ, సాంకేతిక నైపుణ్యాలతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, వినూత్న ఆలోచనలతో సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. యువ ఇంజినీర్ల ఉత్సాహాన్ని అభినందిస్తూ, భవిష్యత్తు ఎన్‌టీపీసీ నిర్మాణంలో వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అనంతరం రామగుండం, తెలంగాణ విభాగాధిపతులతో నిర్వహించిన స్టేషన్ రివ్యూ సమావేశంలో ప్లాంట్ల పనితీరు, ప్రాజెక్టుల పురోగతి, రానున్న కార్యాచరణ ప్రణాళికలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. యూనియన్లు, అసోసియేషన్ల ప్రతినిధులతో కూడా సమావేశమై పారిశ్రామిక సామరస్యం, ఉత్పాదకత పెంపు, సంస్థ అభివృద్ధికి వారు అందిస్తున్న సహకారాన్ని అభినందించారు. ఈ పర్యటన ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన, ఉద్యోగులతో ప్రత్యక్ష సంభాషణ, అభివృద్ధి కార్యక్రమాల సమీక్షకు అవకాశం లభించిందని, కార్యనిర్వహణలో అత్యుత్తమ ప్రమాణాలు, జట్టు భావన, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో ఎన్‌టీపీసీ మరింత ముందుకు సాగుతుందనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# హైదరాబాద్

## కార్మికులే ప్రపంచ ఆర్థిక శక్తులు!!

**● బ్రిక్స్ వేదికగా గ్లోబల్ ఉపాధికి పిలుపు ● తెలంగాణ కార్మిక సంక్షేమం దేశానికే ఆదర్శం ● హక్కుల రక్షణతోనే సమగ్ర అభివృద్ధి ● పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 15 (వార్తాప్రభ):** హైదరాబాద్‌లోని మ్యారియట్ హోటల్‌లో అత్యంత వైభవంగా సాగుతున్న ‘బ్రిక్స్ ట్రేడ్ యూనియన్ ఫోరమ్--2026’ సదస్సులో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ కార్మికుల భవితవ్యం, యువత ఉపాధి లక్ష్యంగా అద్భుతమైన గళాన్ని వినిపించారు. నేటి గ్లోబల్ ఎకానమీని నడిపించే శక్తులు కార్మికులేనని చెప్పిన ఆయన, బ్రిక్స్ కూటమి దేశాల మధ్య సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాల మార్పిడి నిరంతరం జరగాలని, అప్పుడే మన యువత ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోగలరని ఆకాంక్షించారు. గిగ్ వర్కర్ల రక్షణ, లేబర్ వెల్ఫేర్ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న విప్లవాత్మక చర్యలు నేడు దేశానికే దిక్సూచిగా మారాయని సగర్వంగా ప్రకటించిన ఎంపీ, పారిశ్రామిక వృద్ధి ఎంత అవసరమో కార్మికుల హక్కుల రక్షణ కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. కేవలం ఆర్థికాభివృద్ధి మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి కార్మికుడికి గౌరవప్రదమైన జీవనం, సామాజిక భద్రత కల్పించినప్పుడే నిజమైన సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన ఉద్ఘాటించారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించబడుతున్న ఈ ‘బ్రిక్స్’ సదస్సు ప్రపంచ కార్మిక రంగానికి ఒక సరికొత్త మార్గాన్ని చూపుతుందని, దేశాల మధ్య మైత్రిని మరింత బలోపేతం చేస్తూ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేలా ఒక చారిత్రక మైలురాయిగా నిలిచిపోతుందని ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఈ వేదికపై ఆశాభావం వ్యక్తం చేశారు.

## డంపింగ్ యార్డ్ తొలగింపునకు సంపూర్ణ మద్దతు.

**మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్.**



**జవహర్ నగర్, జులై 15: (వార్తా ప్రభ)**ఆసియా ఖండంలోనే అతిపెద్ద డంపింగ్ కొండ జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ తొలగింపునకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా పోరాడుతున్న అఖిలపక్ష జేఏసీ నాయకులకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. బుధవారం స్థానికులు జేఏసీ ప్రతినిధులు ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ పట్టణీకరణలో భాగంగా జవహర్ నగర్ అతిపెద్ద పట్టణంగా వెలిసినందున ప్రజలకు ఇబ్బందిగా మారిన డంపింగ్ యార్డ్ ను ఇకనైనా దూర ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఇంత పెద్ద డంపింగ్ యార్డ్ ఏ నగరంలో లేదని అది కేవలం హైదరాబాదులోని జవహర్ నగర్ లో ఉండడం జవహర్ నగర్ ప్రజలు బాధ వర్ణనాతీతమన్నారు. ఇప్పటికైనా పార్టీలకతీతంగా డంపింగ్ యార్డ్ తరలింపునకు ప్రతి ఒక్కరు సహకరించాలని డంపింగ్ యార్డ్ తరలింపునకు ప్రభుత్వం సహకరించేలా ఒత్తిడి తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ ఎస్.ఐ.ఆర్. లో స్వచ్ఛందంగా పాల్గొని తమ ఓటు నమోదు చేసుకోండి

**బిజెపి సీనియర్ నేత గుండే గణేష్ ముదిరాజ్ పిలుపు**





**మియాపూర్,జూలై 15 (వార్తాప్రభ)**:ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని తమ ఓటు నమోదు చేసుకోవాలని మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ కోరారు.మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్త మహబూబ్‌పేట్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, బూత్ లెవల్ అధికారుల ద్వారా ఓటరు నమోదు,పేరు సవరణ,చిరునామా మార్పు తదితర ఎన్నికల సేవలకు అవసరమైన మార్గదర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, ఈ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాజేష్ గౌడ్, జె. శ్రీను, దయానంద్, రాము, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఎమ్మెల్యేలు, ఎంపీలకు పవన్ ఆదర్శం.. ఎందుకో తెలుసా?

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన ప్రత్యేకతను మరోసారి చాటుకున్నారు. ముంబైలో కుడి భుజం రొటేటర్ కఫ్ గాయానికి శస్త్రచికిత్స చేయించుకున్న పవన్, వైద్య ఖర్చుల రీయింబర్స్మెంటును తిరస్కరించారని చెబుతున్నారు. ప్రజాప్రతినిధుల వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించనుండగా, పవన్ మాత్రం ప్రభుత్వ నిధులను వాడుకునేందుకు అంగీకరించలేదని చెబుతున్నారు. తన వైద్యానికి సొంత డబ్బులే ఖర్చు చేసుకుంటానని పవన్ సంబంధిత అధికారులకు తెలియజేసినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిర్ణయంపై విస్తృత చర్చ జరుగుతోంది సహజంగా ప్రభుత్వ సౌకర్యాలను వాడుకునేందుకు చాలా మంది ప్రజాప్రతినిధులు ప్రయత్నిస్తుంటారు. కానీ, పవన్ తన రూటే సెపరేటు అని తొలి నుంచి నిరూపిస్తున్నారని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వమే చెల్లించే అలవెన్సులను పవన్ వద్దనుకున్నారు. తన పర్యటనలకు అయ్యే ఖర్చులను సైతం సొంత డబ్బే వినియోగిస్తున్నారని చెబుతున్నారు. క్యాంపు కార్యాలయానికి కొత్త ఫర్నీచర్ కొనుగోలు ఖర్చులను కూడా ఆయన వద్దని చెప్పారని గుర్తు చేస్తున్నారు. అయితే నిబంధన ప్రకారం తనకు వచ్చే అధికారిక వేతన మొత్తాన్ని ఆయన తన సొంత నియోజకవర్గమైన పిఠాపురానికి చెందిన 42 మంది అనాథ పిల్లల చదువు, సంక్షేమం కోసం నెలవారీ ఆర్థిక సాయం ఒక్కొక్కరికి రూ. 5,000 చొప్పున విరాళంగా అందిస్తున్నారు.. ఈ క్రమంలో తాజాగా పవన్ వైద్య ఖర్చులను తిరస్కరించడం కూడా హాట్ టాపిక్ అవుతోంది. నిజానికి ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఆసుపత్రులలో పూర్తి ఉచిత వైద్యం పొందడానికి అర్హులుగా నిబంధనలు చెబుతున్నాయి. ఒకవేళ అత్యవసర పరిస్థితుల్లో లేదా నిపుణులైన వైద్యుల సిఫారసు మేరకు ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకుంటే, ఆ ఖర్చులను కూడా ప్రభుత్వమే రీయింబర్స్ చేస్తుంది. నిపుణులైన వైద్యుల సలహా మేరకు ముంబైలో ప్రత్యేక శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ కు ప్రభుత్వం ఆ ఖర్చు చెల్లించేందుకు సిద్ధమైన ఆయన నిరాకరించారని చెబుతున్నారు. గతంలో హైదరాబాద్ లో సైనసైటిస్ కు శస్త్రచికిత్స చేసిన సమయంలోనూ పవన్ ఒక్క పైసా కూడా తీసుకోలేదని అంటున్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధుల వైద్య ఖర్చులపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీలకు వైద్య ఖర్చుల రీయింబర్స్మెంట్ సౌకర్యం ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు కూడా వైద్య సదుపాయాలు కల్పిస్తున్నాయి. ప్రభుత్వ వైద్యం అందని సమయంలో ప్రైవేటు ఆస్పత్రుల్లో కూడా చికిత్స చేయించుకుని ఆ ఖర్చులు ప్రభుత్వం నుంచి పొందవచ్చు. కొన్ని రాష్ట్రాల్లో ఇందుకు పరిమితులు ఉండగా, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో ఎటువంటి పరిమితులు లేకుండా ప్రజాప్రతినిధులు వైద్యం చేయించుకోవచ్చు. ఈ విషయంలో చాలా మంది ప్రజాప్రతినిధులు బిల్లులు పెట్టుకుని ప్రభుత్వం నుంచి ఖర్చులు డ్రా చేసుకుంటారని చెబుతున్నారు. పవన్ మాత్రం తన సొంత ఖర్చులతోనే వైద్యం చేయించుకుంటానని చెప్పి మిగిలిన నేతలకు ఆదర్శంగా మారారని అంటున్నారు.

# వ్యర్థాల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం కీలకం

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వ్యర్థాల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం కీలకం అని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా మహాత్మా గాంధీ రోడ్, వేముల శ్యామలాదేవి రోడ్, ఏలూరు రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్, నూజివీడు రోడ్, అజిత్ సింగ్ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ, ఘన వ్యర్థాల సేకరణ, రహదారుల పరిశుభ్రత, వ్యర్థాల తరలింపు పరిశీలించారు.అనంతరం అజిత్ సింగ్ నగర్‌లోని గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను సందర్శించి వివిధ ప్రాంతాల నుంచి సేకరించి తీసుకొచ్చిన వ్యర్థాల వేరు చేసే ప్రక్రియ, తరలింపు విధానం, పారిశుద్ధ్య నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడంతో పాటు వాటిని సకాలంలో జిందల్ కు తరలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజల సహకారం లేకుండా ఘన వ్యర్థాల నిర్వహణలో ఆశించిన ఫలితాలు సాధించడం సాధ్యం కాదని కమిషనర్ పేర్కొన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్--2026 ప్రకారం ప్రతి ఇంటి వద్దనే వ్యర్థాలను నాలుగు రకాలుగా వేరు చేసి అందించాలని సూచించారు. తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, గృహ ప్రమాదకర వ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలను వేర్వేరుగా నిర్దేశించిన చెత్తబుట్టల్లో వేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రతి చెత్తబుట్టలో ఏ రకమైన వ్యర్థాలు వేయాలో ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించే బాధ్యత సానిటరీ ఇన్‌స్పెక్టర్లదేనని పేర్కొంటూ, ప్రతి వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించాలని, అవసరమైన చోట సమాచార బోర్డులు, స్టిక్కర్లు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.వ్యర్థాలను శాస్త్రీయంగా వేరు చేయడం ద్వారా వాటి నుంచి పునర్వినియోగానికి అనువైన పదార్థాలను తిరిగి వినియోగించుకోవచ్చని, సేంద్రియ వ్యర్థాల నుంచి కంపోస్ట్, ఇతర ఉపయోగకర ఉత్పత్తులను తయారు చేసే ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎక్సెల్ ప్లాంట్‌లో వ్యర్థాల నుంచి సంపద సృష్టించే కార్యక్రమాలను ప్రతిరోజూ అధికారులు పర్యవేక్షిస్తూ, నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దాలంటే ప్రజలు, పారిశుద్ధ్య సిబ్బంది, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. తదుపరి అయోధ్య నగర్ అన్న క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. త్రాగునీటి వాడకనీటి సరఫరాల ఎటువంటి అంతరాయం ఉండరాదని, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని ఆహారంలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# నిరంతరాయంగా బుడమేరు కాలువ ప్రక్షాళన



**విజయవాడ పశ్చిమ జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు బుడమేరు కాలువ ప్రక్షాళన కార్యక్రమాన్ని నిరంతరాయంగా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ బయాలజిస్ట్ సూర్యకుమార్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా అంబాపురం ప్రాంతంలో లాంగ్ ఆర్మ్ సహాయంతో కాలువలో పేరుకుపోయిన పూడిక, గుర్రపుడెక్కులు, కలుపు మొక్కలు, తేలియాడే వ్యర్థాలను తొలగించే పనులను చేపడుతున్నారు. అలాగే ప్రతిరోజూ బోట్ల సహాయంతో కాలువలో తేలియాడే చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు మరియు ఇతర అవాంఛనీయ పదార్థాలను తొలగిస్తూ నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటున్నారని బయాలజీ అన్నారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కాలువలో నీటి ప్రవాహాన్ని మెరుగుపరచడం, వరద ముప్పును తగ్గించడం లక్ష్యంగా ఈ పనులను నిరంతర పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా కాలువల్లో చెత్త వేయకుండా నగర పరిశుభ్రతకు సహకరించాలని బయాలజిస్ట్ సూర్య కుమార్ నాయక్ విజ్ఞప్తి చేశారు.

# చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ సేవలు అభినందనీయం

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్‌గా డాక్టర్ కె. అర్జునరావు అందించిన సేవలు ప్రశంసనీయమని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సాధారణ బదిలీలలో భాగంగా సివిల్ సర్జన్ డాక్టర్ కె. అర్జునరావు ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖలో జాయింట్ డైరెక్టర్ (కమ్యూనికేబుల్ డీజీసెస్ కంట్రోల్ ప్రోగ్రాము )గా బదిలీ అయిన సందర్భంగా బుధవారం ఉదయం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో ఆయనను శాలువాతో సత్కరించి ఘనంగా అభినందించారు.ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, విజయవాడ నగరపాలక సంస్థలో ప్రజారోగ్య విభాగం నగర పరిపాలనకు వెన్నెముక వంటిదని, ఆ శాఖకు అధిపతిగా డాక్టర్ అర్జునరావు సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించారని అన్నారు. నగర పారిశుధ్య నిర్వహణ, దోమల నివారణ చర్యలు, ప్రజారోగ్య సేవల మెరుగుదల, ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమాల అమలులో ఆయన చిత్తశుద్ధితో పనిచేసి విశేష ఫలితాలు సాధించారని కొనియాడారు.

# మహిళా రిజర్వేషన్ అమలుకు పార్టీలకు అతీతంగా అందరు చొరవ చూపాలి...! -మహిళా సంఘాల ఐక్య వేదిక



**విజయవాడ పశ్చిమ జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహిళా రిజర్వేషన్ ప్రత్యేక సౌకర్యం కాదు... అది సమాన రాజకీయ ప్రాతినిధ్యానికి రాజ్యాంగబద్ధమైన హక్కు పార్లమెంట్ మరియు రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ ను ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రానున్న వర్షాకాలం పార్లమెంటు సమావేశాలలో మహిళా రిజర్వేషన్ అమలుకు జనగణన, డీలిమిటేషన్ షరతులు తొలగించి చట్ట సవరణ చేసి మహిళా రిజర్వేషన్ మేలు చేసేందుకు అఖిల పక్ష నాయకుల మద్దతు కోరుతూ ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం పలు రాజకీయ పక్ష నాయకులను కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ఆర్గనేజింగ్ కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ సందర్భముగా దుర్గంబ మాట్లాడుతూ 2023లో భారత రాజ్యాంగ (106వ రాజ్యాంగ సవరణ) చట్టం ద్వారా మహిళా రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించినప్పటికీ, జనగణన, డీలిమిటేషన్ పూర్తయ్యే వరకు వాయిదా వేయడం మహిళలకు తీవ్ర అన్యాయం. ఈ షరతులు లేకపోయి ఉంటే ప్రస్తుతం లోక్ సభలో మహిళల ప్రాతినిధ్యం 33శాతం ఉండేది. కానీ నేడు అది 14 శాతానికి కూడా చేరలేదు. 185 దేశాల జాతీయ పార్లమెంట్లలో మహిళల ప్రాతినిధ్యం విషయయంలో భారతదేశం 151వ స్థానంలో ఉండటం దేశానికి అవమానకరం. దశాబ్దాలుగా మహిళా ఉద్యమాలు సాగించిన పోరాటాల ఫలితంగా వచ్చిన ఈ చట్టాన్ని అమలు చేయడంలో కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం తాత్సారం చేయడం మహిళల రాజకీయ సాధికారతను అడ్డుకోవడమే. మహిళా రిజర్వేషన్ ను డీలిమిటేషన్ వంటి వివాదాస్పద అంశాలతో ముడిపెట్టకుండా రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టి, పార్లమెంట్ మరియు రాష్ట్ర శాసనసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ ను వెంటనే అమలు చేసేందుకు వివిధ రాజకీయ పక్షాల మద్దతును కోరడం జరిగిందని ఇందులో భాగంగా టిడిపి కి చెందిన న్యాయ మరియు మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని, వైసిపి నాయకులు సజ్జల రామకృష్ణ రెడ్డి ని, కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మరియు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య ను, జానసేన పార్టీ వారిని కలసి మహిళా రిజర్వేషన్ అమలుకు వారి సహాయ సహకారాలు కోరడమైనదని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో , ఐద్వా రాష్ట్ర కార్యదర్శి వి.సావిత్రి, అధ్యక్షురాలు శ్రీదేవి, పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి పి.పద్మ ,సి ఎమ్ ఎస్ నాయకులు ఎమ్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# వేద పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు





**విజయవాడ పశ్చిమ జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేవస్థానం ఈవో వికె శీనానాయక్ దేవస్థానం వేదపాఠశాలను బుధవారం సాయంత్రం సందర్శించారు. పాఠశాల పరిసరాలు, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, భోధన తీరు పరిశీలన చేశారు.వేదపాఠశాల ప్రాంగణంలో దేవతా వృక్షాలు ఎదగటానికి గానూ బిల్వం, మారేడు, నేరేడు వంటి మొక్కలు నాటారు.ఈవో ఆదేశాల ప్రకారం విద్యార్థుల ఆరోగ్యస్థితి తెలుసుకోవడానికి దేవస్థానం వైద్యబృందం వేదపాఠశాల సందర్శించి, విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానాచార్య శివ ప్రసాద్ శర్మ, ముఖ్య అర్చకులు శ్రీనివాస శాస్త్రి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కాపు ఉద్యమ నాయకులు ముద్రగడ పద్మనాభం మృతి తీరని లోటు

**సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ నివాళి**



**విజయవాడ పశ్చిమ జులై 15: (వార్తా ప్రభ ప్రతినిధి)**మాజీ మంత్రి, కాపు ఉద్యమ నాయకులు ముద్రగడ పద్మనాభం మృతి తీరని లోటు అని సీనియర్ రాజకీయ నాయకులు, ప్రముఖ కాపు సామాజిక వర్గ నేత ఆకుల శ్రీనివాస్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో సంతాపాన్ని వ్యక్తం చేశారు. ముద్రగడ అకాల మరణం చెందారన్న వార్త అత్యంత దిగ్భ్రాంతికరం, బాధాకరమని పేర్కొన్నారు. సమాజం కోసం, కాపు సామాజిక వర్గం ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం ఎప్పటికీ చిరస్మరణీయమని నివాళులర్పించారు. ముద్రగడతో తనకు ఉన్న అనుబంధం, ఆయనతో కలిసి పనిచేసిన సందర్భాలు తన మదిలో ఎప్పటికీ నిలిచిపోతాయన్నారు.సమాజ హితం కోసం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పరితపించిన ధీశాలి, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం మన మధ్య లేకపోవడం తీరని లోటు అని పేర్కొన్నారు. ఉద్యమమే ఊపిరిగా, ఆత్మగౌరవమే లక్ష్యంగా సాగిన ఆయన ప్రస్థానం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆయన నుండి తాను పొందిన మార్గనిర్దేశం ఎంతో విలువైనవనీ, ఆ జ్ఞాపకాలు ఎప్పటికీ మరువలేనివనీ తెలిపారు. ప్రజా నాయకుడిగా, పోరాట యోధుడిగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.పద్మనాభం పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఇంద్రకీలాద్రిపై శాస్త్రోక్తంగా ప్రారంభమైన 'ఆషాఢ సారె' ఉత్సవాలు.

- **వైభవంగా వైదిక సిబ్బంది తొలి సారె సమర్పణ**
- **ఘాట్ రోడ్ ఓం మలుపు నుండి మేళతాళాలు, కోలాటాలు,**
- **వేదమంత్రోచారణల నడుమ శోభాయమానంగా సాగిన ఊరేగింపు.**
- **వైదిక బృందానికి ఘనస్వాగతం పలికిన ఆలయ ఈవో వి.కె. శీనా నాయక్, సిబ్బంది**
- **మహామండపం 6వ అంతస్తులో అమ్మవారికి తొలి సారె సంభారాల సమర్పణలిప్రత్యేక పూజలు.**







**విజయవాడ పశ్చిమ జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కనకదుర్గమ్మ క్షేత్రమైన ఇంద్రకీలాద్రిపై పరమ పవిత్రమైన ఆషాఢ మాస ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఆషాఢ మాస సారె సమర్పణ మహోత్సవంలో భాగంగా బుధవారం ఉదయం దేవస్థానం వైదిక సిబ్బంది, స్థానాచార్య, ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి తొలి సారెను అత్యంత వైభవంగా సమర్పించారు.సనాతన ధర్మంలో ఆషాఢ మాస సారె సమర్పణకు ఎంతో విశిష్టమైన స్థానం ఉంది. కనకదుర్గమ్మను తమ ఇంటి ఆడపడుచుగా భావించి, ఆషాఢ మాసంలో పసుపు, కుంకుమ, గాజులు, చీర, సారె సంభారాలను భక్తితో సమర్పించడం హైందవ సంప్రదాయం. దేవదేవుడైన మల్లేశ్వరస్వామి అర్ధాంగి అయిన జగన్మాతకు భక్తులు, వైదిక సిబ్బంది సమర్పించే ఈ సారె, లోకకల్యాణాన్ని, సకల శుభాలను చేకూరుస్తుందని భక్తుల నమ్మకం. ఈ సంప్రదాయాన్ని గౌరవిస్తూ ప్రతి ఏటా వైదిక సిబ్బంది సమర్పించే తొలి సారెతో ఈ ఉత్సవాలు ప్రారంభం కావడం ఆనవాయితీగా వస్తోంది.బుధవారం ఉదయం ఘాట్ రోడ్ లోని 'ఓం మలుపు' నుండి వైదిక సిబ్బంది తమ కుటుంబసభ్యులతో కలిసి సారె సంభారాలను నెత్తిన పెట్టుకుని మంగళవాయిద్యాలు, కోలాట నృత్యాలు, వేద పండితుల మంత్రోచారణల నడుమ అత్యంత శోభాయమానంగా ఆలయానికి విచ్చేశారు. ప్రధాన ఆలయ చిన్న రాజగోపురం వద్దకు చేరుకున్న వైదిక బృందానికి ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్, దేవస్థానం సిబ్బంది, ధర్మకర్తల మండలి సభ్యులు ఘనస్వాగతం పలికి, మర్యాదలతో అమ్మవారి ఆలయంలోనికి తోడ్కొని వెళ్లారు.?శ్రీ అమ్మవారి మూలవిరాట్ దర్శనం అనంతరం, మహామండపం 6వ అంతస్తులో ప్రతిష్ఠించిన ఉత్సవమూర్తి అమ్మవారి ముందు వైదిక సిబ్బంది తెచ్చిన సారె సంభారాలను సమర్పించారు. ఈ సందర్భంగా అర్చక బృందం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం సారె సమర్పించిన వైదిక సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు ఆలయ మర్యాదలతో వేదఆశీర్వాదాలు అందించి, అమ్మవారి శేషవస్త్రం, ప్రసాద వితరణ గావించారు.?ఈ మహత్తర కార్యక్రమంలో దేవస్థాన స్థానాచార్య వి. శివ ప్రసాద్ శర్మ, ప్రధాన అర్చకులు ఎల్. దుర్గా ప్రసాద్, కోట ప్రసాద్, ఉప ప్రధాన అర్చకులు బి. శంకర శాండిల్య, కోట రవికుమార్, ఇతర అర్చకులు, వైదిక సిబ్బంది, సంప్రదాయ పాఠశాల విద్యార్థులు,భక్తులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ మచిలీపట్నం ధర్నా చౌక్ వద్ద విద్యార్థులు నిరసన

**విద్యార్థుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి**

**విద్యాశాఖ మినిస్టర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి**



**మచిలీపట్నం జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్ర ప్రదేశ్ ఏఐఎస్ఎఫ్ కమిటీ పిలుపుమేరకు బుధవారం మచిలీపట్నంలోని ధర్నా చౌక్ వద్ద కృష్ణాజిల్లా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయికుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్. పెల్లించాలని పాత బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వ హాస్టల్స్ లో మెసేజ్ చార్జీలు పెంచాలని హాస్టల్స్ లో విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించాలని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తదితర డిమాండ్లతో ధర్నా నిర్వహించడం జరిగినది వీరికి మద్దతుగా ఏఐటీయూసీగా పాల్గొని మద్దతు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సిద్ధిక్. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం ఫిలిప్. మచిలీపట్నం నియోజకవర్గం ఏఐటియుసి కార్యదర్శి ఒంటి పులి లక్ష్మణరావు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వారాహి అమ్మవారి ఆలయం నిర్మాణానికి సహకారం అందిస్తా

**జనసేన మైనార్టీ నాయకులు గయాసుద్దీన్ (ఐజా)హామీ**



**విజయవాడ పశ్చిమ జులై 15: (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక 40 వ డివిజన్ బాల భాస్కర నగర్ వద్ద నిర్మాణంలో ఉన్న వారాహి అమ్మవారి ఆలయం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని జనసేన పార్టీ మైనార్టీ నాయకులు షేక్ గయాసుద్దీన్ (ఐజా) హామీ ఇచ్చారు. బుధవారం స్థానికుల అభ్యర్థన మేరకు వారాహి అమ్మవారి గుడి నిర్మాణ ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయనను శ్రీ వారాహి అమ్మ వారి దేవస్థానం నిర్మాణానికి సహకారం అందించవలసిందిగా కోరారు. దీనిపై స్పందించిన గయాసుద్దీన్ మాట్లాడుతూ వారాహి అమ్మవారి దేవస్థానం నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు.

# దైవ ప్రేమ ఉన్నతం

ఎట్టి పరిస్థితుల్లో
దైవ కృప వీడిపోదు
నమ్ముకున్న భక్తుల్లో
ఆనందం తరిగిపోదు
దైవ కార్యం శాశ్వతము
అస్థిరంగా ఉండదు
వారి ప్రేమ అనంతము
మంచులా కరిగిపోదు
దైవాన్ని విశ్వసిస్తే
అనుదినము వెంబడిస్తే
అమితంగా దీవెనలు
వర్ణశోభితం బ్రతుకులు
నష్టపోయిన దొరుకును
తొలి కన్న రెట్టింపగును
ఇది భక్త జనుల సాక్ష్యము



అక్షరాల వాస్తవము
**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# "సుజనా ఫౌండేషన్ " ఉచిత వైద్య శిబిరం అభినందనీయం-సీపీఐ నేత నారాయణ

**సీనియర్ న్యాయవాది చలసాని అజయ్ కుమార్..**






**విజయవాడ పశ్చిమ జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ, పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి , "సుజనా ఫౌండేషన్" ద్వారా న్యాయవాదుల ఆరోగ్య రక్షణ కొరకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి నారాయణ, సీనియర్ న్యాయవాది చలసాని అజయ్ కుమార్ అన్నారు. బుధవారం, విజయవాడ సివిల్ కోర్టు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన "సుజనా ఫౌండేషన్" ఉచిత వైద్య శిబిరానికి వారు విచ్చేసి వైద్య సేవలను పొందారు.. ఈ సందర్భంగా సీపీఐ నేత నారాయణ మాట్లాడుతూ "సుజనా ఫౌండేషన్" ద్వారా, ఎమ్మెల్యే సుజనా చౌదరి మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. న్యాయవాదుల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ శిబిరాన్ని నిర్వహించడం బాగుందన్నారు.. చలసాని అజయ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాదులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు అందించడం ద్వారా ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు వైద్య శిబిరం ఎంతో ఉపయోగపడిందన్నారు.. "సుజనా ఫౌండేషన్" ఆంధ్రా హాస్పిటల్స్ అందిస్తున్న వైద్య సేవలను ప్రశంసించారు.బీ బీ ఏ ప్రెసిడెంట్ వీ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ బెజవాడ బార్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే సుజనా చౌదరి," సుజనా ఫౌండేషన్" ద్వారా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.. న్యాయవాదులందరు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు.. "సుజనా ఫౌండేషన్" ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వీ లక్ష్మీ నారాయణ కోరారు..ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగిన ఈ శిబిరంలో 211 మంది న్యాయవాదులకు నిపుణులైన వైద్యుల బృందం ప్రత్యేక శ్రద్ధతో చికిత్సలు అందించారు.. బీ పీ,షుగర్, ఈసీజీ, 2డీ ఎకో,ఎక్స్ రే, రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు..సుజనా ఫౌండేషన్ సిబ్బంది, ఆంధ్రా హాస్పిటల్స్ వైద్యులు ఈ శిబిరంలో తమ సేవలందించారు. న్యాయవాదులు వీ కిరణ్ కుమార్, పీ ఎస్ ఆర్ ప్రసాద్ బాబు, బీ లెనిన్, శ్రీకాంత్, నరహరిశెట్టి జ్యోతి, సరస్వతి, కొల్లా జయశ్రీ తదితరులు పాల్గొన్నారు..

## ఎస్సీ కాలనీలో 1,00,000రూ. చేతిపంపు ఏర్పాటు

**హర్షం వ్యక్తం చేసిన చిత్తలూరు హరిజనవాడ వాసులు**

**చిత్తలూరు వైసీపీ నాయకుల సౌజన్యంతో బాసటగా నిలుస్తున్న నేటి సాఫ్ట్వేర్ ఉద్యోగులు**





**చేజర్ల జూలై 15 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలోని చిత్తలూరు హరిజనవాడలో గ్రామానికి చెందిన యువ సైన్యం మరియు సాఫ్ట్వేర్ రంగంలో (గ్రామానికి సంబంధించిన వారు) పనిచేసే కొంతమంది వ్యక్తులు మరియు అదే గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపి నాయకుల సౌజన్యంతో 90,000 వేలు రూపాయలుతో చిత్తలూరు యువ సైన్యం పేరిట స్మశాన వాటిక దగ్గర చేతిపంపు వేయడం జరిగినది.అలాగే చిత్తలూరు హరిజనవాడకు సంబంధించి 10,000 రూపాయలతో డ్రైనేజీ పైపులు కాలనీవాసుల కోసం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సందర్భంగా చిత్తలూరు హరిజనవాడ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.హరిజన వాడకు ఏమి కావాలో అనే సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడంలో చిత్తలూరు యువ సైన్యం అండగా ఉంటుందని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలకు శ్రీకారం చుట్టే దిశగా చిత్తలూరు యువ సైన్యం పనిచేస్తుందని ఈ సందర్భంగా సాఫ్ట్వేర్ రంగంలో పనిచేసే యువకులు అక్కడి ప్రజలకు భరోసాన్నిచ్చారు. ప్రభుత్వాలు మారినా తలరాతలు మారవు అన్నట్లుగా చిత్తలూరు గ్రామం ఎన్నో ఏళ్ల నుండి అభివృద్ధికి నోచుకోక గ్రామం వెనకబడి ఉండటాన్ని గమనించిన నేటి సాఫ్ట్వేర్ ఉద్యోగులు చిత్తలూరు యువ సైన్యం పేరిట చిత్తలూరు గ్రామ దశ దిశను మార్చే దిశగా అడుగులు వేయడం ప్రశంసనీయమని గ్రామంలోని పలువురు అభినందిస్తున్నారు.

## నేడు టిడిపి మండల స్థాయి సమావేశం



**చేజర్ల జూలై 15 (వార్తాప్రభ)** మండలంలోని అన్ని గ్రామాల తెలుగు దేశం పార్టీ నాయకులకు 16వ తేదీన సాయంత్రం 4 గంటలకు చేజర్ల మండల ఆఫీసు ఆవరణంలో ఉన్న యూటీఎఫ్ భవనం నందు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలతో ఆత్మకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు సూచనలతో టిడిపి మండల స్థాయి సమావేశం జరుగునని చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్ తెలిపారు.ముఖ్య నాయకులు అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు మండల కమిటీ గ్రామ కమిటీ సొసైటీ అధ్యక్షులు డైరెక్టర్ లు నీటి సంఘాల అధ్యక్షులు ఎఎంసి డైరెక్టర్ క్లస్టర్ యూనిట్ కన్వీనర్ లు అనుబంధ కమిటీ సభ్యులు మరియు వివిధ హోదాలో ఉన్న నాయకులు తప్పక పాల్గొనాలని ఆయన తెలిపారు.

## అంగన్వాడి కేంద్రానికి అమ్మ-నాన్న ఫౌండేషన్ చేయూత



**ఆత్మకూరు జూలై 15 (వార్తాప్రభ)** ఆత్మకూరు నియోజకవర్గం మర్రిపాడు మండలంలోని డి.సి.పల్లి గ్రామానికి చెందిన అమ్మ-నాన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు చింతలపల్లి మధుసూదన శాస్త్రి గ్రామంలోని అంగన్వాడి కేంద్ర అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలను అందించి అభినందనలుఅందుకున్నారు.అంగన్వాడి కేంద్రాన్ని చిన్నారులనుఆకట్టుకునేలా,విద్యాభివృద్ధికి అనుకూలంగా తీర్చిదిద్దే లక్ష్యంతో భవన గోడలపై రంగురంగుల చిత్రాలు విద్యాపరమైన పెయింటింగ్స్ వేయించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.అలాగే చిన్నారుల రక్షణ కోసం వరండాకు గ్రిల్స్ ఏర్పాటు చేయించి వారి కోసం ఆట వస్తువులు కుర్చీలు ఇతర క్రీడా వినోద పరికరాలు మరియు విద్యా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి నాగేశ్వర వరప్రసాద్ మాట్లాడుతూ చిన్నారుల సమగ్ర అభివృద్ధి కోసం మధుసూదన శాస్త్రి అందించిన సహాయం అభినందనీయమని పేర్కొన్నారు.విద్యతో పాటు చిన్నారులసృజనాత్మకత ఆటపాటలఅభివృద్ధికిఉపయోగపడే వాతావరణాన్ని కల్పించడం ద్వారా ఆయన సమాజానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.గ్రామాభివృద్ధి,విద్యాభివృద్ధి కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.దాత మధుసూదన శాస్త్రి మాట్లాడుతూ తన తండ్రి స్వర్గీయ చింతలపల్లి లక్ష్మీ నరసయ్య శాస్త్రి జ్ఞాపకార్థం తన తల్లి నాగమణి ఆధ్వర్యంలో అమ్మ-నాన్న ఫౌండేషన్ ను ఏర్పాటు చేశామని ఈ ఫౌండేషన్ ద్వారా విద్య సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తిరుపతయ్య సీడీపీఓ శర్మిష్ఠ అంగన్వాడి సూపర్వైజర్ నారాయణమ్మ విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జొన్నా సత్యనారాయణ పంచాయతీ కార్యదర్శి మహేంద్ర కలిశెట్టి రాజేంద్ర కుమార్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి డి.సి.పల్లి ఎస్సీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ అంగన్వాడి కార్యకర్త సుజాత ఆయారత్నమ్మ మధుసూధన శాస్త్రి సతీమణి వాణి గ్రామపెద్దలు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన సీనియర్ అసిస్టెంట్ బొడ్డు వెంకటరావుకు ఘన సన్మానం



**గన్నవరం, జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గన్నవరం తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల విభాగంలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహించిన బొడ్డు వెంకటరావు డిప్యూటీ తహసీల్దార్గా పదోన్నతి పొంది, ఏలూరు జిల్లాలో జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్గా నియమితులయ్యారు.ఈ సందర్భంగా గన్నవరం తహసీల్దార్ కార్యాలయంలో ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి, పదోన్నతి సందర్భంగా అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీ కట్టా వెంకట శివయ్య మాట్లాడుతూ, శ్రీ బొడ్డు వెంకటరావు ఎన్నికల విధుల్లో అత్యంత సమర్థవంతంగా పనిచేసి విశేష సేవలు అందించారని, అలాగే జనగణన (జవఅంబం) కార్యక్రమంలో సూపర్వైజర్గా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి కార్యాలయానికి మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఆయన ఉన్నత స్థానాల్లో మరింత ప్రతిభ కనబరిచి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గన్నవరం తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది శ్రీ బొడ్డు వెంకటరావు గారికి శుభాకాంక్షలు తెలియజేసారు.

## మొక్కలు నాటుతూ పర్యావరణాన్ని పరిరక్షిద్దాం లోగిశెట్టి వెంకటస్వామి.



**మచిలీపట్నం జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మొక్కలు నాటుతూ పర్యావరణాన్ని పరి రక్షిద్దామని మాజీ కౌన్సిలర్ లోగి శెట్టి వెంకటస్వామి అన్నారు మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో దేవుని తోట మునిసిపల్ ప్రాథమిక పాఠశాల వద్ద బుధవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని వెంకటస్వామి ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా త్వరలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామన్నారు.మొక్కలు నాటడం తో పాటు మొక్కల సంరక్షణ పై దృష్టి సారించాలన్నారు అందుకు ట్రీగార్డ్ ఏర్పాటు చేయాలని నీరు పోసి మొక్కలను పెంచాలన్నారు.మచిలీపట్నం మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు బి అయ్యప్ప స్వామి, చైర్మన్ జి కిషోర్ కుమార్, వృక్షమిత్ర అశోక్ కుమార్,మచిలీపట్నం మానవత కో కన్వీనర్ ముదిగొండ శాస్త్రి,డైరెక్టర్ నూర్జహాన్ కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 25 వేల మందికి నీటి కష్టాలు మిగిల్చిన కేసు...

**పైపులైను ధ్వంసం.. పట్టుబడిన నిందితుడు**



**ఆత్మకూరు జూలై 15 (వార్తాప్రభ)** నెల్లూరు జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని సుమారు 25 వేల మంది ప్రజల దాహార్తిని తీర్చే ప్రధాన తాగునీటి పైపులైనును ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేసిన కేసులో ఒక వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు.పైపులైన్ విధ్వంసం కారణంగా పట్టణంలోని 23 వార్డుల్లో గత 10 రోజులుగా తీవ్ర తాగునీటి ఎద్దడి ఏర్పడింది.నిందితుడిని అనంతసాగరం మండలం రేవూరు గ్రామానికి చెందిన బోయిల్లా రవీందర్ రెడ్డిగా పోలీసులు గుర్తించారు.పోలీసుల కథనం ప్రకారం నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తు వేగవంతం చేశారు. ఆత్మకూరు ఇన్‌చార్జ్ సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఎం.గిరిధర్ రావు పర్యవేక్షణలో ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. గంగాధర్ రావు అనంతసాగరం సబ్-ఇన్‌స్పెక్టర్ వి.రాజేష్‌లతో కూడిన ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టింది.ఈ క్రమంలో ఆత్మకూరు పట్టణంలోని నెల్లూరుపాళెం సెంటర్ వద్ద నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ నెల 7వ తేదీన రేవూరు గ్రామ పంచాయతీ పరిధిలో సోమశిల నుంచి ఆత్మకూరు పట్టణానికి నీటిని సరఫరా చేసే ప్రధాన పైపులైనును నిందితుడు బోర్ వెల్ మిషన్‌తో ఉద్దేశపూర్వకంగా పగుల గొట్టినట్లు విచారణలో తేలింది. ఈ విధ్వంసక చర్య వల్ల తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో వేలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.పైపులైన్ ధ్వంసమై నీటి సరఫరా నిలిచిపోవడంతో మున్సిపల్ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సి వచ్చింది. గత 10 రోజులుగా బాధిత 23 వార్డుల్లో ప్రజల అత్యవసర తాగునీటి అవసరాల కోసం మున్సిపాలిటీ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తోంది. ఈ తాత్కాలిక నీటి సరఫరా కోసం ప్రభుత్వ ఖజానా నుండి సుమారు 5 లక్షల వరకు అదనపు వ్యయం అయినట్లు అధికారులు తెలిపారు.సమస్య తీవ్రతను పరిగణనలోకి తీసుకుని నిందితుడు పై కఠిన చర్యలు పోలీస్ శాఖ తరపున తీసుకుంటున్నట్లు అలాగే భవిష్యత్తులో ఎవరైనా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగే విధంగా చర్యలకు పాల్పడితే రౌడీ షీట్లు కూడా ఓపెన్ చేస్తామని సీఐ గంగాధర్ హెచ్చరిక జారీ చేశారు.

## తాజుద్దీన్ బాబా ఊర్సు మహోత్సవంలో పాల్గొన్న అల్తాఫ్ బాబా



**ఇబ్రహీంపట్నం, జులై 15(వార్తా ప్రభ ప్రతినిధి):**నాగ్‌పూర్ లోని సుప్రసిద్ధ సూఫీ మహాత్ములు హజరత్ సయ్యద్ తాజుద్దీన్ బాబా వారి 104వ ఊర్సు మహోత్సవం సందర్భంగా కొండపల్లిలోని హజరత్ సయ్యద్ షా బుఖారి ఆస్థాన పీఠాధిపతి మొహమ్మద్ అల్తాఫ్ అలీ రజా బాబా పాల్గొన్నారు. బాబా వారి దర్గా వద్ద చాదర్, గంధం, పూలను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా అల్తాఫ్ అలీ రజా బాబా మాట్లాడుతూ, సర్వమానవ కళ్యాణం కోసం భారతదేశంలో వెలిసిన సూఫీ మహాత్ములు అల్లాహ్ అనుగ్రహంతో ఎన్నో మహిమలను ప్రదర్శించి మానవాళికి శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వ సందేశాన్ని అందించారని అన్నారు. అలాంటి మహనీయులలో హజరత్ సయ్యద్ తాజుద్దీన్ బాబా విశిష్ట స్థానం సంపాదించారని పేర్కొన్నారు.జాతి, కులం, మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరినీ సమానంగా ప్రేమించిన మహానుభావుడు తాజుద్దీన్ బాబా అని కొనియాడారు. వారి 104వ ఊర్సు మహోత్సవంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు కలగాలని బాబా వారి ఆశీస్సులు కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అతా నిజాముద్దీన్ తాజ్ ఖాద్రి బాబా, సయ్యద్ మొహమ్మద్ నజీర్ బాబా,సూఫీ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## దివంగత కాపు నేత,మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కి వైసీపీ నేతలు ఘన నివాళులు



**విజయవాడ పశ్చిమ జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక బ్రాహ్మణ వీధిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం వద్ద బుధవారం మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని, ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ముద్రగడ పద్మనాభం మరణం ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ ఒక చీకటి రోజు వంటిదని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొద్ది రోజులుగా ఆయన అస్వస్థతతో ఉన్నప్పటికీ, ఖచ్చితంగా కోలుకుని మళ్లీ మన ముందుకు వస్తారని ఆశించామని చెప్పారు. కానీ, భగవంతుడు మంచి వారిని ఎక్కువ కాలం భూమిపై ఉంచడనే దానికి ముద్రగడ మరణమే నిదర్శనమని, ఇది అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు.ముద్రగడ పద్మనాభం రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేస్తూ, ఆయన చిన్న వయసులోనే ప్రజా జీవితంలోకి వచ్చి నాలుగు సార్లు శాసనసభ్యుడిగా, రెండు సార్లు మంత్రిగా, ఒకసారి ఎంపీగా అనేక ఉన్నత పదవులను అలంకరించడమే కాకుండా, వాటికి వన్నె తెచ్చారని కొనియాడారు. ఆయన ఏ రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ, తాను అనుకున్న లక్ష్యం కోసం, ప్రజా ఉద్యమాల కోసం సొంత ప్రభుత్వం మీద కూడా ఎదిరించి మాట్లాడే నిఖార్సైన మనస్తత్వం గల వ్యక్తి అని, ఎక్కడా రాజీ పడే ప్రసక్తే ఆయన నిఘంటువులో లేదని స్పష్టం చేశారు.గత 2014-19 కూటమి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు కాపులను బీసీల్లో చేరుస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నెరవేర్చాలని ముద్రగడ చేసిన పోరాటాన్ని వెలంపల్లి గుర్తుచేశారు. ఆ రోజుల్లో ముద్రగడపై అనేక తప్పుడు కేసులు బనాయించడమే కాకుండా, ఆయన సతీమణిని, పిల్లలను, కుటుంబ సభ్యులను వేధించి తీవ్రంగా ఇబ్బంది పెట్టారని మండిపడ్డారు. రాజకీయాల్లో ముద్రగడను అవమానించినంతగా మరే ఇతర నాయకుడిని ఏ ప్రభుత్వాలు కూడా ఇంతగా దూషించలేదని ధ్వజమెత్తారు.ముద్రగడ పద్మనాభం 2024 లోనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారని, అయితే ఆయన ఏ పార్టీలో ఉన్నప్పటికీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎల్లప్పుడూ ఆయన్ను ఎంతో గౌరవించారే తప్ప ఎక్కడా అవమానించలేదని వెలంపల్లి చెప్పారు. అదే 2014-19 కాలంలో ముద్రగడను వ్యక్తిగతంగా హననం చేసిన తీరును రాష్ట్ర ప్రజలంతా చూశారన్నారు. ముద్రగడ ఉద్యమం చేస్తూ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు పరామర్శించేందుకు వచ్చిన చిరంజీవి ని, దాసరి నారాయణరావుని రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ నుంచే వెనక్కి పంపించేసింది వాస్తవం కాదా అని చంద్రబాబును మీడియా సాక్షిగా ప్రశ్నించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న పవన్ కళ్యాణ్ , ఆనాడు ముద్రగడకు జరిగిన అన్యాయంపై ఈరోజు వరకు ఎప్పుడైనా మాట్లాడారా అని నిలదీశారు.చివరగా, ముద్రగడ పద్మనాభం ఆశించిన ప్రజా ఉద్యమాలను, కాపుల సంక్షేమ పోరాటాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వెలంపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ముద్రగడ ఆశయ సాధన కోసం, వారి ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 100% కట్టుబడి పని చేస్తుందని స్పష్టం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, దుఃఖంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులతో ధైర్యం కలగాలని కోరుకుంటూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ లు, మాజీ కార్పొరేటర్ లు, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, క్లస్టర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సీ అందజేత




**విజయవాడ పశ్చిమ జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎం ఎల్ ఏ సుజనా చౌదరి చొరవతో ముఖ్యమంత్రి సహాయనిది నుంచి మంజూరైన ఎల్ ఓ సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ను ఎన్డీయే కార్యాలయంలోటీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆషా, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పితాని పద్మ, కూటమి నేతలు నంద కుమారి,బొల్లేపల్లి కోటేశ్వరరావు, ప్రభు చరణ్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.46 వ డివిజన్, చిట్టి నగర్ కు చెందిన మేకల వెంకట రమణ (51) గాల్ స్టోన్ సమస్యతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆమెకు మరింత మెరుగైన వైద్యం అందించాలని శస్త్ర చికిత్స చేయాలని తెలపడంతో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 2 లక్షల 10 వేల విలువైన ఎల్ ఓ సీ ను కూటమి నేతలు అందజేశారు.త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ ను అందజేసిన ఎం ఎల్ ఏ సుజనా చౌదరి కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..

## రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

**గన్నవరం, జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం.. గన్నవరం సెక్షన్ పరిధిలో లైన్ మెయింటినెన్స్ వర్క్ మరియు న్యూ లైన్ ఏరెక్షన్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును.. రేపు అనగా గురువారం, జూలై 16 ఉదయం 09:00 గంటల నుంచి మధ్యాహ్నం 01:00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సీపీడీసీఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ డి.విశ్వేశ్వర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు దావజీగూడెం రోడ్డు, శ్రీనగర్ కాలనీ మొత్తం, విద్యానగర్, సుబ్బారావు నగర్, బుద్ధవరం రోడ్డు మదర్ తెరిసా కాలనీ, దావాజీగూడెం, పామర్తి నగర్, అల్లాపురం, ఆ ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును కావున గృహ వినియోదారులు, వ్యవసాయ వినియోగదారులు,వ్యాపార వినియోగదారులు,పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు

## కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించండి

**ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వినతి పత్రం**

**సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి**



**ఇబ్రహీంపట్నం, జులై 15 (వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని, పవిత్ర సంగమం వద్ద గత వైభవంతో హారతి ప్రారంభించాలని, అదేవిధంగా పవిత్ర సంగమానికి వెళ్లే రోడ్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వినతిపత్ర సమర్పించారు. పవిత్ర సంగమం వద్ద కృష్ణా గోదావరి జల హారతికి విచ్చేసిన ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే సమస్యలను వివరించి విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి వేదిక పైనే కొండపల్లి అభివృద్ధికి నిధులు కేటాయిస్తాని పూర్తి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పవిత్ర సంగమం కు గత వైభవం తెస్తామని చెప్పారు. దీంతో స్థానికులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ రక్షణ సేన అసెంబ్లీ ఇన్చార్జిగా వాసిలి చంద్రశేఖర ప్రసాద్



**శేరిలింగంపల్లి,జులై 15 (వార్తాప్రభ).** తెలంగాణ రక్షణ సేన శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జిగా వాసిలి చంద్రశేఖర ప్రసాద్ ను పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నియమించారు. గురువారం పార్టీ అధ్యక్షురాలు కవిత చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకోనున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని వాసిలి చంద్రశేఖర ప్రసాద్‌కు సూచించారు. నియామకంపై వాసిలి చంద్రశేఖర ప్రసాద్ హర్షం వ్యక్తం చేస్తూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షురాలు కవితకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాల సాధనకు, ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ శేరిలింగంపల్లిలో తెలంగాణ రక్షణ సేనను మరింత బలోపేతం చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## 'స్వచ్ఛ పథం'తో గ్రామ సీమలు శుభ్రం



**గుడ్లవల్లేరు:జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్వచ్ఛపథంతో గ్రామ సీమలు శుభ్రంగా ఉంటున్నాయని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ తెలిపారు. మండలంలోని 22గ్రామ పంచాయితీల పరిధిలో 'స్వచ్ఛ పథం' కార్యక్రమాన్ని బుధవారం విస్తతంగా నిర్వహించారు. గుడ్లవల్లేరులో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. స్వచ్ఛ పథం కార్యక్రమంలో ఇమ్రాన్ ప్రజలకు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. మండలంలోని అన్ని గ్రామాలలో స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఎండీఓ ఇమ్రాన్ ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత అధికారులకు తగు మార్గదర్శకాలు జారీ చేశారు. చెత్త సంపద కేంద్రాలతో వచ్చే ఆదాయంతో గ్రామాల నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని అధికారులు ఈ సందర్భంగా ఇమ్రాన్ పిలుపునిచ్చారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ఓటర్లకు అవగాహన



**మల్కాజిగిరి జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి):** హనుమాన్‌పేట 94వ బూత్‌లో, ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై బూత్ లెవల్ అధికారి శివ ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో ప్రతి ఒక్కరు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. బుధవారం మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్‌నగర్ డివిజన్ హనుమాన్‌పేట సామాజిక భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏవీ స్వామితో పాటు మనోజ్ ప్రభాకర్, కృష్ణమూర్తి, ఎల్లయ్య, సందీప్ పాల్గొన్నారు.

## దేవాలయానికి స్థలాన్ని దానంగా ఇచ్చిన రాంకో సిమెంట్స్



**జగ్గయ్యపేట జులై 15 (వార్తప్రభ )** సేవా కార్యక్రమాలలో ముందు ఉండే రాంకో సిమెంట్స్ మరోసారి తన ఉదార గుణాన్ని చాటుకుంది. స్థానిక ధర్మపాడు తండా గ్రామ కమిటీ విజ్ఞప్తి మేరకు రాంకో సిమెంట్స్ లిమిటెడ్ జయంతిపురం వారు శ్రీసీతారామస్వామి మందిర నిర్మాణానికి 7 సెంట్లు స్థలాన్ని ధర్మవరపడు తండా గ్రామపంచాయతీ కి దానంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామ్ కో సిమెంట్స్ సీనియర్ ప్రెసిడెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆశిష్ కుమార్ శ్రీ వాస్తవ, సీనియర్ జీఎం (అడ్మిన్ మరియు అకౌంట్స్) ఫరూక్ మొహమ్మద్. రాంకో కర్మాగార ప్రతినిధులు, స్థానిక గ్రామ కమిటీ, గ్రామ పెద్దలు మరియు పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## వర్షాభావంతో ఎండిపోతున్న నారుమడులు.. ఆందోళనలో రైతన్నలు

**భద్రాద్రి కొత్తగూడెం జులై 15 (వార్తప్రభ )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం పరిసర ప్రాంతాల్లో సరైన వర్షాలు కురవకపోవడంతో వరి సాగు కోసం సిద్ధం చేసిన నారుమడులు ఎండిపోతున్నాయి. నాట్లు వేసే సమయంలో వర్షాలు కురుస్తాయనే ఆశతో రైతులు ముందుగానే నారుమడులు సిద్ధం చేసినప్పటికీ, ఆశించిన స్థాయిలో వర్షపాతం లేకపోవడంతో నారుమడులు ఎండుముఖం పడుతున్నాయి. ఎండ తీవ్రతతో నారుమడులు పసుపు రంగులోకి మారి ఎండిపోతుండటంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# జగ్గయ్యపేట మున్సిపాలిటీలో పడకేసిన పౌర సేవలు

### అధికారుల నిర్లక్ష్యంపై ఆర్జేడీ, డీఎంఏలకు ఈమెయిల్ ద్వారా ఫిర్యాదు

**జగ్గయ్యపేట జూలై 15 (వార్తప్రభ)**జగ్గయ్యపేట మున్సిపాలిటీలో పౌర సేవల డెలివరీ పూర్తిగా విఫలమైందని, స్థానిక మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరిందని కన్ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కన్సుమర్స్



ఆర్గనైజేషన్ క్యాప్కో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మరియు ఎన్టీఆర్ జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యులు కర్లపాటి వెంకట శ్రీనివాస రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగ్గయ్యపేట పట్టణంలో నెలకొన్న తీవ్రమైన తాగునీటి సమస్య మరియు రోడ్ల భద్రతపై స్థానిక అధికారులు స్పందించకపోవడంతో, ఆయన బుధవారం మున్సిపల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులకు ఈమెయిల్ ద్వారా అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కర్లపాటి వెంకట శ్రీనివాస రావు మాట్లాడుతూ.. తన ఇంటి ముందున్న మున్సిపల్ ప్రధాన తాగునీటి పైప్‌లైన్ పగిలిపోయి 20 రోజులు దాటినా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. దీనివల్ల గత 20 రోజులుగా తమకు తాగునీటి సరఫరా నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా మున్సిపల్ ఆస్తి పన్ను, నీటి పన్ను కడుతున్నప్పటికీ కనీస సేవలందించడంలో మున్సిపాలిటీ విఫలమైందన్నారు. పైప్‌లైన్ లీకేజీపై స్థానిక మున్సిపల్ ఇంజనీర్లకు, అలాగే మున్సిపల్ కమిషనర్‌కు స్వయంగా అనేక పర్యాయాలు విన్నవించినప్పటికీ ఫలితం దక్కలేదన్నారు. మధ్యలో ఒకరోజు ఒక సిబ్బంది వచ్చి చూసి వెళ్ళారే తప్ప, ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతు పనులు చేపట్టలేదన్నారు. ప్రమాదకరంగా రహదారులు – బుషింగ్ క్లియరెన్స్ ఏది?:కేవలం తాగునీటి సమస్యే కాకుండా, పట్టణంలోని రహదారులకు ఇరువైపులా



ఉన్న చెట్లు విపరీతంగా పెరిగిపోయి ప్రమాదకరంగా మారాయని ఆయన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. చెట్ల కొమ్మలు రోడ్డుపైకి వేలాడుతూ ద్విచక్ర వాహనదారుల తలలకు తగులుతున్నాయని, దీనివల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా మున్సిపల్ సిబ్బంది కనీసం వాటిని కత్తిరించే ప్రయత్నం కూడా చేయడం లేదని విమర్శించారు.

**ఉన్నతాధికారుల జోక్యానికి డిమాండ్** ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన పగిలిన వాటర్ పైప్‌లైన్‌ను రిపేర్ చేసి, తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని, రహదారులపై ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తక్షణమే తొలగించాలని, 20 రోజులుగా ప్రజా సమస్యను నిర్లక్ష్యం చేసిన స్థానిక అధికారులపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వినియోగదారుల వేదిక ద్వారా చట్టపరమైన చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు.

# డా.ఎల్ హెచ్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇళ్ల రవి కి ఘన వీడ్కోలు



**మైలవరం జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సాధారణ బదిలీల్లో భాగంగా స్థానిక డా. లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఇళ్ల రవి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వినుకొండకు బదిలీ అయ్యారు. అలాగే వైస్ ప్రిన్సిపాల్ పురంశెట్టి రంగారావు, సూపరింటెం డెంట్ కె.శ్రీనివాసరావు బదిలీ అయ్యారు. వీరికి స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సత్కార సభలో నూతన ప్రిన్సిపాల్ సపావటు మాధవి మాట్లాడుతూ డాక్టర్ ఇళ్ల రవి తమ సమర్ధవంతమైన నాయకత్వం, దూరదృష్టి, అంకితభావంతో కళాశాల విద్యా, మౌలిక సదుపాయాలు, నాణ్యతా ప్రమాణాలు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి వంటి అన్ని రంగాల్లో విశేష పురోగతి సాధించి, కళాశాలను ఆంధ్రప్రదేశ్‌లోనే ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా తీర్చిదిద్దారని కొనియాడారు. విజయవాడ ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలకు బదిలీ అయిన కె.శ్రీనివాసరావు పరిపాలనా



సేవలను కొనియా డారు.

**కళాశాల అభివృద్ధిలో డాక్టర్ ఇళ్ల రవి విశేష పాత్ర పోషించారు : జి.శ్రీనివాసరెడ్డి** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లకిరెడ్డి బాలిరెడ్డి ట్రస్ట్ అధ్యక్షులు జి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ ఇళ్ల రవి కళాశాల అభివృద్ధిలో విశేష పాత్ర పోషించారని, విద్యా ప్రమాణాల పెంపుతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని ప్రశంసించారు.

**కళాశాల అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించింది :డా.కె.అప్పారావు** లకిరెడ్డి బాలిరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అప్పారావు మాట్లాడుతూ, డాక్టర్ ఇళ్ల రవి, పురంశెట్టి రంగారావు సమిష్టి కృషి వల్ల కళాశాల అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని, వారి సేవలు కళాశాల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ క్లబ్ కార్యదర్శి డాక్టర్ జె.రాముడు, స్టాఫ్ క్లబ్ అధ్యక్షులు డి.శ్రీనివాసరావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 17న కేసరపల్లిలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభం

**గన్నవరం, జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గన్నవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చేపట్టిన మరో ప్రాజెక్టు రేపు ప్రారంభం కానుంది. యార్లగడ్డ చొరవతో పి4 కార్యక్రమంలో భాగంగా గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో హెచ్సీఎల్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఈనెల 17న (రేపు) ప్రారంభం కానుంది. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నియోజకవర్గంలోని యువతకు నైపుణ్య శిక్షణనిచ్చి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గన్నవరంలోని హెచ్సిఎల్ ఫౌండేషన్ ను సంప్రదించి సంస్థ సి ఎస్ ఆర్ నిధులతో గన్నవరంలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే కోరిక మేరకు స్పందించిన హెచ్ సి ఎల్ యాజమాన్యం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. కేసరపల్లి గ్రామంలోని సచివాలయంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఇక్కడ శిక్షణ కు అవసరమైన కంప్యూటర్లు ఏర్పాటు చేయటంతోపాటు సెంటర్ నిర్వహణ కు హెచ్ సి ఎల్ సంస్థ సంవత్సరానికి సుమారు కోటి రూపాయలు వెచ్చిస్తుంది. ఈ కేంద్రంలో ఈ.ఎస్.ఎస్.సి.ఐ సంస్థ విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను కల్పించనుంది. ఈ కేంద్రంలో ఎలక్ట్రానిక్, ఎలక్ట్రీకల్ డిప్లొమా, మెకానికల్ ఇంజనీరింగ్ విద్యనభ్యసించిన గ్రాడ్యుయేట్లకు ఈ సంస్థలో 90రోజులపాటు వి.ఎల్.ఎస్.ఐ డిజైన్ ఇంజినీర్, కంప్యూటర్ సైన్స్ లో శిక్షణనిస్తారు. ఎలక్ట్రానిక్, కంప్యూటర్ డిప్లొమా చేసిన విద్యార్థులకు కంప్యూటర్ సైన్స్‌తోపాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో 90 రోజుల శిక్షణ ఉంటుంది. 10 వ తరగతి, ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులకు మల్టీ స్కిల్ టెక్నీషియన్



కోర్సులో 90 రోజుల ఉచిత శిక్షణ ఇవ్వటంతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. ఒక్కో బ్యాచ్ కి 30 మంది విద్యార్థులకు శిక్షణను ఇస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈనెల 17 వ తేదీ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్, జిల్లా కలెక్టర్ బాలాజీ ఈ కేంద్రాన్ని ప్రారంభిస్తారని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# రెయిన్ బో చిల్డ్రన్స్ హాస్పిటల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు

### గ్రామంలో ప్రజల దాహార్తిని తీరుస్తున్న వాటర్ ప్లాంట్

**అనుమసముద్రంపేట జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏఎస్ పేట మండలం చిరమన గ్రామంలో హైదరాబాదు రెయిన్ బో చిల్డ్రన్స్ హాస్పిటల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది. చిరమన గ్రామానికి చెందిన, రెయిన్ బో చిల్డ్రన్స్ హాస్పిటల్ అధినేత డాక్టర్ కంచర్ల రమేష్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో గ్రామంలోని ప్రజలు ఈ మినరల్ వాటర్ ప్లాంట్ ను సద్వినియోగం చేసుకుంటున్నారు పంచాయతీ పరిధిలోని మామిడి చెట్ల పల్లి, చిరమణ, జంగాల దరువు తదితర గ్రామాల నుంచి ప్రజలు వచ్చి ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ నుంచి వాటర్ ను తీసుకు వెళుతున్నారు గ్రామంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంపై చుట్టుపక్కల ప్రజలు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు అలాగే చిరమన గ్రామంలోని దివంగత కంచర్ల శేషయ్య నాయుడు జడ్పీ హైస్కూల్ కు సొంత నిధులతో ప్లాంట్ నుంచి ఉచితంగా మినరల్ వాటర్ ను అందజేస్తున్నట్లు తెలిపారు మినరల్ వాటర్ వల్ల పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. అలాగే గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సైతం మినరల్ వాటర్ అందజేస్తున్నట్లు తెలిపారు







హాస్పిటల్స్ సిబ్బందికి రోగులకు మినరల్ వాటర్ ను సద్వినియోగం చేసుకుంటున్నారు నిరంతరాయంగా మినరల్ వాటర్ ఉచితంగా అందజేస్తుండడం పై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రపంచ పాము దినోత్సవం




ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వన్యప్రాణుల ఔత్సాహికులు 'పాము దినోత్సవం'ని గొప్ప అభిరుచితో జులై 16న జరుపు కుంటారు. పర్యావరణంలో పాము ఒక ముఖ్యమైన ఆహార గొలుసు (ఫుడ్ చైన్) లో భాగం. అంటే పాములు చిన్న జంతువులను తింటాయి, అలాగే పెద్ద పక్షులకు ఆహారంగా మారతాయి. పర్యావరణ సమతుల్యాన్ని కాపాడటంలో పాములు ప్రముఖ పాత్రను పోషిస్తున్నాయి. పురాణ కాలం నుండీ పాముకి ప్రత్యేకత ఉంది. ఇవి జనసంచారానికి దూరంగా అడవుల్లో సంచరిస్తుంటాయి. కాలక్రమేణా అడవులను నరికి జనావాసాలు ఏర్పాటు చేస్తుండడం,వాతావరణం మార్పులు వల్ల వీటి సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తుంది. కొన్ని జాతులు అంతరించి పోతున్నాయి. పాము జాతులను రక్షించేందుకు 1967లో టెక్సాస్‌లో 'స్నేక్ ఫామ్' ప్రారంభించబడింది. ఇది 1970లో ప్రసిద్ధ రాక్ బ్యాండ్ ది రామోన్స్ పాట ద్వారా ప్రసిద్ధిపొందింది. అప్పటి నుండి పర్యాటక ఆకర్షణ పెరిగింది. సాధారణ ప్రజలకు పాముల పట్ల ఉన్న భయాలను, భ్రమలను తొలగించడం, పాములు పగ పట్టవని, పాము కనిపించినపుడు ఎలా వ్యవహరించాలి ఎవరిని పిలవాలి పాముల, సరీసృపాల సంరక్షణ గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తారు. పాములు 'సర్పెంటెస్' అనే ఉప క్రమానికి చెందినవి. ఎలుకలను తినివేయడం, కొన్ని తెగుళ్లను నియంత్రించడం ద్వారా పర్యావరణ వ్యవస్థలో పాములు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అయితే మానవులు వీటిని చంపడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. సాధారణంగా పాములు జనసంచారం లేని ప్రదేశాల్లో ఎక్కువగా కనిపిస్తుంటాయి. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నివేదికల ప్రకారం భూమిపై 600 కంటే ఎక్కువ విషపూరిత పాము జాతులు ఉన్నాయి. వాటిలో 200 మాత్రమే మానవులకు హాని చేస్తాయి. పాములపై మానవులు అనుకోకుండా అడుగు వేసినప్పుడు లేదా వాటి మార్గంలో భంగం కలిగించినప్పుడు మాత్రమే తమని తాము రక్షించుకునే క్రమంలో మాత్రమే పాములు కాటు వేస్తాయి. అంటార్కిటికా మినహా ప్రతి ఖండంలోనూ పాములు ఉంటున్నాయి. అంతేకాకుండా భారతీయ, పసిఫిక్ మహాసముద్రాలలో సముద్ర పాములు కూడా పుష్కలంగా ఉన్నాయి. 32 అడుగుల పొడవైన కొండచిలువల నుండి చిన్న వైన్ పాము వరకు వివిధ పరిమాణాల్లో ఉంటాయి. అన్ని పాములలో నాలుగింట ఒక వంతు మాత్రమే విషపూరితమైనవి. భారతదేశంలో కేవలం నాలుగు విషపూరిత పాము జాతులు ఉన్నాయి. భారతీయ నాగుపాము ని శాస్త్రీయంగా నాజా నాజా అని పిలుస్తారు. ఇది విష సర్పము. పాములు మాంసాహారులు. బార్బడోస్ థ్రెడ్ స్నేక్ (టెట్రాచైలోస్టోమా కార్లే), 5 అంగుళాల కంటే ఎక్కువ పెరగదు. నూడిల్ వలె వెడల్పుగా ఉంటుంది. స్పెక్ట్రమ్ యొక్క మరొక చివరలో గ్రీన్ అనకొండ (యూనెక్టెస్ మురినస్) ఉంది, మొత్తం శరీర పొడవు 17 అడుగుల కంటే ఎక్కువ మరియు 30 నుండి 70 కిలోల మధ్య బరువు ఉంటుంది. అయినప్పటికీ, టైటానోబోవా (టైటానోబోవా సెరెజోనెన్సిస్)తో పోల్చితే అనకొండ కూడా మరుగుజ్జుగా ఉంటుంది. టైటానోబోవా ఇప్పటివరకు కనుగొనబడిన అతిపెద్ద పాము అనే టైటిల్‌ను కలిగి ఉంది. 1,100 కిలోల కంటే ఎక్కువ బరువు మరియు 42 అడుగుల పొడవు ఉంటుంది. అయితే, ఇది 66 మిలియన్ సంవత్సరాల క్రితం జీవించి ఉంది. 10 మిలియన్ సంవత్సరాల తర్వాత అంతరించిపోయింది.

**విషపూరిత పాము జాతులు :** భారతీయ నాగుపాము, ఆఫ్రికన్ బ్లాక్ మాంబా, కామన్ క్రైట్, రస్సెల్స్ వైపర్, సా-స్కేల్డ్ వైపర్, కింగ్ కోబ్రా.

**కొన్ని విషరహిత పాము జాతులు** సాధారణ వాటర్‌స్నేక్,ఇండియన్ పైథాన్ ( రాక్ పైథాన్), బర్మీస్ పైథాన్,సాధారణ వోల్ఫ్ స్నేక్,రెడ్ సాండ్ బోవ.

**విషపూరిత పామా? కాదా? అని గుర్తించాలంటే:** పాముకు సంబంధించిన కొన్ని భాగాలను నిశితంగా పరిశీలించాలి. టెర్మినిక్స్ అనే సైట్‌లో ప్రచురితమైన ఒక రిపోర్ట్ ప్రకారం త్రిభుజాకారపు తల, తలపై గుంటలు, పిల్లి కళ్లు కల్గినవి విషపూరిత సర్పాలుగా గుర్తించవచ్చు. విష గ్రంధులు ఉండే పాముల కళ్లు, పిల్లి కళ్ల మాదిరిగా ఉంటాయి. పసుపు పచ్చని కనుగుడ్డు చుట్టూ సన్నని నలుపు, నిలువుగా ఉండే చుక్క ఉంటుంది. నాగు పాముకు ఈ చుక్క గుండ్రంగా ఉంటుంది. అన్ని రకాల త్రాచు పాములు విషపూరితమైనవే. పాముల్లో అనేక జాతులు ఉన్నాయి. ప్రతి జాతి విభిన్న ప్రవర్తన కలిగి ఉంటుంది. ఇవి విభిన్న ఆవాసాలలో నివసిస్తాయి. ఉదాహరణకు ప్రమాదకరమైన ర్యాటిల్ స్నేక్ లక్షణాలను ఈజీగా గమనించవచ్చు. ఏదైనా థ్రెట్ ఉంటే ఈ పాము తన తోక ద్వారా ర్యాటిల్‌ను షేక్ చేస్తూ శబ్దం చేస్తుంది. తద్వారా హెచ్చరికలు పంపుతుంది. ఆవాసం పరంగా కొన్ని పాములు నీటిలో లేదా నీటి వనరులకు సమీపంలో నివసిస్తాయి. ఇవి కప్పలు, చేపలు, ఇతర చిన్న జీవులను తింటూ బతుకుతాయి. ఇలాంటివి పెద్దగా ప్రమాదకరం కావు. దాదాపు అన్ని రకాల విషపూరితమైన పాములకు త్రిభుజాకారపు తల ఉంటుంది. విష గ్రంధులు ఉండటమే అందుకు కారణం. విష గ్రంధులు ఉన్న పాములు, కోరల ద్వారా విషాన్ని ఎరకు ఎక్కిస్తాయి. కాటు వేసిన చోట రెండు చోట్ల చర్మంపై కోరల కారణంగా ఏర్పడిన రంధ్రాలు కనిపిస్తాయి. విషం లేని పాములు ఇలా కాటు వేయవు, కానీ కరుస్తాయి. అలాంటప్పుడు ఇంగ్లీష్ 'యు' అక్షరాకారంలో పాము పళ్ల గాట్లు కనిపిస్తాయి. పాముల పట్ల జాగ్రత్తలు తీసుకుంటూ, అవి కరిచినపుడు తీసుకోవలసిన ప్రథమ చిత్స గురించి కూడా తెలుసుకోవడం మంచిది.

**- కొల్లాబత్తుల సూర్య కుమార్.**

# మా ఈశ్వరమ్మ కు అండగా నిలుస్తాం

### -శాసనసభ్యులు వి నవీన్ యాదవ్





**ఎల్బీనగర్, జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి):**జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ యాదవ్ ప్రముఖులు, యాదాద్రి దేవస్థాన పాలక మండలి సభ్యురాలు ఈశ్వరమ్మ యాదవ్ నివాసానికి వెళ్లి ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా ఆమె యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడంతో పాటు పలు సమకాలీన అంశాలపై ఆప్యాయంగా చర్చించారు. అనంతరం ఆమెకు ధైర్యం చెబుతూ, ఎల్లప్పుడూ అండగా ఉంటామని అయన అన్నారు.

# గుడివాడ మం॥లో అడవి పంది మాంసం విక్రయాలు యథేచ్ఛగా..

## వారానికి ఒక్క బుధవారమే.. ! 10 లక్షల వ్యాపారం.. !





**గుడివాడ,జూలై 15 (వార్తాప్రభ) :** తెలుగు రాష్ట్రాల్లో అడవి పందులను వేటాడటం, వాటి మాంసాన్ని విక్రయించడం చట్టరీత్యా నేరం. గుడివాడలో గత కొన్ని సంవత్సరాలుగా అడవి పంది మాంసం బహిరంగంగానే విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. మొదట్లో గుడివాడ ఫ్లైఓవర్ సమీపంలో ఈ విక్రయాలు జరిగేవి. పోలీసుల ఒత్తిడి పెరగడంతో ఇప్పుడు గుడివాడ మండల పరిధిలోని రామనపూడి శివారు ప్రాంతానికి తరలించినట్లు స్థానికులు చెబుతున్నారు. వారంలో రెండు రోజులు ప్రత్యేకంగా ఈ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా బుధవారం రోజున ఒక్క రోజే సుమారు రూ॥ 10 లక్షల వరకు అడవి పంది మాంసం అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం. ఈ మాంసం విక్రయాలు పట్టణంలోని జగనన్న కాలనీ, పాటి మీద, నాగవం- ప్పాడు, లింగవరం తదితర ప్రాంతాల్లో జరుగుతున్నట్లు తెలుస్తోంది. అక్కడితో ఆగకుండా గుడివాడ నుంచి కృష్ణా జిల్లాలోని ఇతర ప్రాంతాలకు కూడా వాహనాల్లో రహస్యంగా సరఫరా చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కేజీ అడవి పంది మాంసాన్ని రు. 400 నుంచి రు. 600 వరకు అమ్ముతున్నారు. "సాధారణ మటన్ కంటే రుచిగా ఉంటుంది" అనే ప్రచారంతో డిమాండ్ పెరిగిందని స్థానికులు చెబుతున్నారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా ఇదే ప్రాంతంలో వ్యాపారం జరుగుతున్నా ఎలాంటి పెద్ద చర్యలు లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. చట్టానికి విరుద్ధంగా సాగుతున్న ఈ వ్యాపారంపై అధికారులు కఠినంగా వ్యవహరించి, వన్యప్రాణులను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# మాజీ మంత్రి కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం మృతి..

● కైకలూరు వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ మంత్రి కొడాలి నాని..



**గుడివాడ,జూలై 15 (వార్తాప్రభ) :** మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుత తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల వైఎస్ఆర్సిపి నేతలు నివాళు లర్పిస్తున్నారు. కైకలూరులోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏలూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు దూలం నాగేశ్వరావుతో కలిసి మాజీ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) ముద్రగడ చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం ఒక పోరాట యోధుడని, రాజకీయాల్లో ఒక ధీశాలి అని సమాజ హితం కోసం తన సామాజిక వర్గ అభ్యున్నతి కోసం ఆయన చేసిన ఉద్యమాలు చిరస్మరణీయమని కొనియాడారు. ముద్రగడ మరణం రాష్ట్ర రాజకీయాల్లో ఒక శూన్యతను మిగిల్చిందని నాని వ్యాఖ్యానించారు. తెలుగు రాజకీయాల్లో తనదైన శైలిలో ముద్ర వేసిన ముద్రగడ మృతి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరియు సామాజిక ఉద్యమాల్లో ఒక శకం ముగిసినట్లుగా ఉందని ఆయన పేర్కొన్నారు. ముద్రగడతో ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్న నాని ఆయన గళం ఎప్పుడూ ప్రజల పక్షాన వినిపించేదని, ప్రజా సమస్యలపై ఆయన గళం ఎత్తిన తీరు ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. ఆయన మరణం రాష్ట్రానికి, ముఖ్యంగా కాపు సామాజిక వర్గానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# గుడివాడ లో నకిలీ కాల్స్ హెచ్చరిక..

● మున్సిపల్ కమిషనర్ పేరుతో లంచం డిమాండ్.. 9492219684 నంబర్ నుంచి మోసపూరిత ఫోన్లు..

**గుడివాడ,జూలై 15 (వార్తాప్రభ) :** పట్టణంలో మున్సిపల్ కమిషనర్ పేరును దుర్వినియోగం చేస్తూ మోసగాళ్లు ప్రజలను బెదిరిస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. 9492219684 అనే నంబర్ నుంచి ఫోన్లు చేసి ట్రేడ్ లైసెన్స్ గడువు ముగిసిందని, ఇతర మున్సిపల్ సేవలు నిలిచిపోతాయని తప్పుడు సమాచారం ఇచ్చి లంచం డిమాండ్ చేస్తున్నట్లు గుర్తించారు.

**వ్యాపారులే లక్ష్యంగా..** ముఖ్యంగా వ్యాపార సంస్థలు, హోటళ్లు, హాస్పిటల్స్, ఇతర వాణిజ్య సంస్థల యాజమాన్యాలకు ఈ నంబర్ నుంచి కాల్స్ వస్తున్నాయి. "మీ ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ కాలేదు. వెంటనే డబ్బు చెల్లించకపోతే సీజ్ చేస్తాం" అంటూ బెదిరించి బ్యాంకు వివరాలు, యుపిఐ ద్వారా డబ్బు పంపాలని ఒత్తిడి చేస్తున్నారని బాధితులు తెలిపారు.



**కమిషనర్ ఖండన.. పోలీసులకు ఫిర్యాదు..** ఈ వ్యవహారంపై గుడివాడ మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ, "మున్సిపల్ శాఖ తరపున ఎవరికీ ఫోన్ చేసి డబ్బు అడిగే విధానం లేదు. 9492219684 నంబర్‌తో మా కార్యాలయానికి ఎలాంటి సంబంధం లేదు. ఇది పూర్తిగా మోసపూరిత కాల్" అని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని పోలీస్ శాఖకు అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రజలకు సూచనలు 9492219684 నంబర్ నుంచి వచ్చే కాల్స్‌ను నమ్మవద్దు. ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బు చెల్లించవద్దు. వ్యక్తిగత, ఆధార్, బ్యాంకు ఖాతా, ఓటిపి వంటి వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దు. ఇలాంటి కాల్స్ వస్తే వెంటనే గుడివాడ మున్సిపల్ కార్యాలయం లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించండి.

**జాగ్రత్త.. అప్రమత్తంగా ఉండండి..** మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ "ప్రభుత్వ ఫీజులు అన్నీ రసీదుతోనే చెల్లించాలి. ఫోన్‌లో ఎవరైనా డబ్బు అడిగితే అది మోసమే. మోసగాళ్ల బారిన పడవద్దు" అని హెచ్చరించారు. ఇలాంటి నకిలీ కాల్స్ పట్ల ప్రజలు, ముఖ్యంగా వ్యాపారస్తులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.

# గుడివాడ ఓటర్ల జాబితా సవరణ పూర్తి.. డ్రాఫ్ట్‌లో 1.82 లక్షల మంది..




**గుడివాడ,జూలై 15 (వార్తాప్రభ) :** ఈ నెల 14వ తేదీ వరకు అందిన అన్ని దరఖాస్తుల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయిందని ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. స్థానిక ఆర్డీవో ఆఫీసులో బాలసుబ్ర మణ్యం బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ తాజా వివరాలు వెల్లడించారు. ఎన్నికల సంఘం అదనంగా మరో 10 రోజులు గడువు పొడిగించిందని చెప్పారు. గుడివాడ పట్టణం, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మొదటి విడత ఎన్యూరీలో శాశ్వత వలస కారణంగా 4,998 మందిని, అలాగే చిరునామా మారిన లేదా అందుబాటులో లేని ఓటర్లను గుర్తించామన్నారు. ఇప్పటివరకు గుడివాడ నియోజకవర్గ డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్‌లో 1,82,634 మంది పేర్లు నమోదయ్యాయన్నారు. చనిపోయిన వారి కింద 7,117 మందిని, ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓట్లున్న 3,892 కేసులను తొలగింపు జాబితాలో చేర్చామని వివరించారు. ఇంకా పేరు నమోదు చేసుకోని వారు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా ఫారం సమర్పించి డ్రాఫ్ట్ జాబితాలో పేరు చేర్పించుకోవచ్చునీ తెలిపారు. ఒకవేళ ఇప్పుడు మిస్ అయినా 31వ తేదీన విడుదలయ్యే తుది డ్రాఫ్ట్‌లో కొత్తగా పేరు నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఏవైనా సందేహాలుంటే ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌తో పాటు గుడివాడ, నందివాడ, గుడ్లవల్లేరు తహశీల్దార్ కార్యాలయాలు, మున్సిపల్ ఆఫీస్ మరియు ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లను సంప్రదించాలని ఓటర్లకు ఆర్డీవో బాలసుబ్రమణ్యం సూచించారు. మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ, "ప్రభుత్వ ఫీజులు అన్నీ రసీదుతోనే చెల్లించాలి. ఫోన్‌లో ఎవరైనా డబ్బు అడిగితే అది మోసమే. మోసగాళ్ల బారిన పడవద్దు" అని హెచ్చరించారు. ఇలాంటి నకిలీ కాల్స్ పట్ల ప్రజలు, ముఖ్యంగా వ్యాపారస్తులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.

# పోలీసు నోటిఫికేషన్‌పై త్వరలోనే నిర్ణయం

● సీఎం చంద్రబాబు, హోంమంత్రి అనిత హామీ

**పోలవరం,జూలై 15 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పోలీసు ఉద్యోగాల భర్తీ ప్రక్రియపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు పరిశీలన నిమిత్తం వచ్చిన సీఎం చంద్రబాబు నాయుడును శ్యామ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ గుంటూరి శ్యామ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్‌తో కలిసి ఆయన ముఖ్యమంత్రికి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ?రాబోయే పోలీసు నోటిఫికేషన్‌లో 10 వేలకు పైగా యూనిఫామ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని,అలాగే అభ్యర్థులకు వయోపరిమితి సడలింపు కల్పించాలని కోరుతూ సుమారు 6 వేల మంది విద్యార్థుల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని సీఎంకు అందజేశారు.?అనంతరం కాకినాడలో హోంమంత్రి అనితను కూడా గుంటూరి శ్యామ్ కలిసి ఇదే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. నోటిఫికేషన్ త్వరగా వచ్చేలా చొరవ చూపాలని ఆమెను కోరారు.?దీనిపై సీఎం చంద్రబాబు, హోంమంత్రి అనిత సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు శాఖలో ఉన్న ఖాళీల వివరాల ప్రాతిపదికన నోటిఫికేషన్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. రాబోయే మంత్రివర్గ (క్యాబినెట్) సమావేశంలో ఈ అంశంపై ప్రత్యేకంగా చర్చించి, త్వరలోనే అధికారిక ప్రకటన విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ఈ పరిణామంతో త్వరలోనే పోలీసు ఉద్యోగాల భర్తీకి సంబంధించిన స్పష్టత రానుండటంతో నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# అంతిమయాత్రలో ముద్రగడ పాడె మోసిన జగన్





**కిర్లంపూడి,జూలై 15 (వార్తాప్రభ) :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి మాజీ మంత్రి, వైసీపీ నేత ముద్రగడ పద్మనాభంకు ఘనంగా నివాళులు అర్పించారు. ముద్రగడ పద్మనాభం నివాసానికి బుధవారం మధ్యాహ్నం చేరుకున్న ఆయన ముద్రగడ పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి అశ్రునివాళి అర్పించారు. అనంతరం ముద్రగడ పద్మనాభం సతీమణి, కుమారుడు ముద్రగడ గిరిబాబు,ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ తీరని విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ భగవంతుడే కల్పించాలని ఆకాంక్షిస్తూ వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముద్రగడ పద్మనాభం కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని స్మరించుకున్న జగన్, ఆయన ప్రజాసేవ, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. సమాజం కోసం జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిగా ముద్రగడ పద్మనాభం చిరస్థాయిగా గుర్తుండి పోతారని పేర్కొన్నారు. ముద్రగడ పద్మనాభం అంతిమ సంస్కార కార్యక్రమం పూర్తయ్యే వరకు జగన్ అక్కడే ఉండి నివాళులు అర్పించారు. అనంతిమ యాత్రలో స్వయంగా పాల్గొని ముద్రగడ పద్మనాభం పాడెను మోసి, ఆయన పట్ల తనకున్న గౌరవం,ఆత్మీయ అనుబంధాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముద్రగడ పద్మనాభంకు అశ్రునివాళులు అర్పించారు.

# బంటుమిల్లి ఎంపీడీవో ఆధ్వర్యంలో స్వచ్ఛ పదం కార్యక్రమం...




**కృత్తివెన్ను,జూలై 15 (వార్తాప్రభ) :** బంటుమిల్లి ఎంపీడీవో జి. అశోక్ ఆధ్వర్యంలో బుధవారం బంటుమిల్లి మండలం లో స్వచ్ఛ పదం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మునిపెడ హరిజనవాడ వెళ్లడానికి దగ్గర మార్గం ముళ్ళ పొదలతో నిండి ఉండడంతో ఉపాధి హామీ కార్మికులు 25 మందితో మార్గంలోని ముళ్లపదలను( జంగిల్ క్లియరెన్స్) కొబ్బరి మట్టలను తొలగించి రహదారిని శుభ్రపరిచారు. అలాగే బంటుమిల్లి పంచాయతీ ఆఫీస్ ఆనుకొని ఉన్న బైపాస్ రోడ్ లో ఉన్న చెత్తను ఎంపీడీవో అశోక్ దగ్గరుండి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అశోక్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మన రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్యం మెరుగుపరచడానికి స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో అన్నారు. ప్రతి బుధవారం గ్రామాలలో పారిశుద్ధ్యనికి సంబంధించిన పనులు జరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి అశోక్ తో పాటు పంచాయతీ సెక్రటరీ హవీలా ఫీల్డ్ అసిస్టెంట్ రమణ మరియు ఉపాధి హామీ కార్మికులు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి సాధించిన యువతే దేశ భవిష్యత్తుకు బలం..




**గుడివాడ,జూలై 15 (వార్తాప్రభ) :** నైపుణ్యాభివృద్ధి సాధించిన యువతే దేశ భవిష్యత్తుకు అత్యంత బలం అని ప్రముఖ కెమిస్ట్, రోటరీ నాయకులు యలమంచిలి రెడ్డయ్య చౌదరి పేర్కొన్నారు. యువ నైపుణ్యాల అంతర్జాతీయ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గుడివాడ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమ్యూనికేషన్, డిజిటల్ పరిజ్ఞానం, సమస్య పరిష్కార సామర్థ్యం, నాయకత్వం జట్టు భావన, సమయపాలన క్రమశిక్షణ, వంటి ఐదు అంశాలపై జీవితానికి దగ్గరైన ఉదాహరణలను ఉదహరిస్తూ వారికి వివరించారు. విద్యార్థినీ విద్యార్థులు ఆలోచనా విధానం, సృజనాత్మకత శాస్త్రీయ దృక్పథాన్ని కొనియాడుతూ మరింత ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని ప్రోత్సహించారు. విద్య ఉద్యోగాన్ని ఇస్తుందని, నైపుణ్యం విజయాన్ని అందిస్తుందని స్పష్టం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్ర ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శరత్, వైస్ ప్రిన్సిపాల్, రోటరీ అధ్యక్ష కార్యదర్శులు గుళ్లపల్లి కిరణ్ బాబు, గండు నరేష్, మాజీ సహాయ గవర్నర్ ముళ్ళపూడి రమణమూర్తి, పూర్వ అధ్యక్షులు బలుసు శంకర్రావు తదితరులు సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.

# మహేంద్ర కుటుంబానికి న్యూస్ ఆర్థిక సాయం 1,40,000/- నగదు అందజేత..



**గుడివాడ,జూలై 15 (వార్తాప్రభ) :** ఇటీవల ఒంగోలులో హత్యకు గురైన గుడివాడ రూరల్ మండలం శేరీ వేల్పూరు నాయి బ్రాహ్మణ సంఘీయుడు గెరిటేపల్లి మహేంద్ర కు నాయి బ్రాహ్మిన్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆర్థికంగా అండదండలు అందించింది. బుధవారం న్యూస్ ప్రతినిధులు గుండిమడ రాఘవేంద్రరావు మల్కాపురం కనకారావు గుంటూ పల్లి ఉమామహేశ్వరరావు తదితరులు లక్ష రూపాయలు ఎఫ్‌డి మహేంద్ర భార్య లక్ష్మి కి కుమారుడు శ్రీనుకి తల్లి నాగేంద్రమ్మకు ఇద్దరికీ కలిపి చరో 20వేల రూపాయలు అందించడం జరిగింది మొత్తం మీద లక్ష నలభై వేలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘ నేతలు తెన్నేటి సోము, టీవివి భాను శంకర్రావు, చుండి మహేష్ కుమార్, ఆర్ స్వామి, డిఆర్బీ ప్రసాద్, కలవగుంట మోహన్ రావు, పోతర్లంక వీర లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి ఆరోపణలు వ్యవసాయ అధికారి పై వేటు!



**పెనుగంచిప్రోలు, జూలై 15 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల వ్యవసాయ అధికారి రామ సుబ్బా రెడ్డి పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. అవినీతి ఆరోపణలపై రైతులు జిల్లా కలెక్టర్ లక్ష్మిశ కు ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టారు. ఆరోపణలు నిజమని తేలడం తో రామ సుబ్బారెడ్డి ని గుంటూరు లోని వ్యవసాయ కమిషనర్ కార్యాలయానికి సరెండర్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు, ఈ విషయాన్ని జగ్గయ్యపేట వ్యవసాయ శాఖ ఏడి భవాని వెల్లడించారు..

# కేసరపల్లిలో 17న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభం




**గన్నవరం,జూలై 15 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో కేసరపల్లి గ్రామంలో హెచ్‌సీఎల్ ఫౌండేషన్ సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఈనెల 17న ప్రారంభం కానుంది. ఈ కేంద్రాన్ని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, జిల్లా కలెక్టర్ బాలాజీ ప్రారంభించనున్నారు. ఈ కేంద్రంలో ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్ విభాగాలకు చెందిన డిప్లొమా, గ్రాడ్యుయేట్లకు వీఎల్ఎస్ఐ, కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సుల్లో 90 రోజుల ఉచిత శిక్షణ అందించనున్నారు. అలాగే 10వ తరగతి, ఇంటర్ పూర్తి చేసిన వారికి మల్టీ స్కిల్ టెక్నీషియన్ కోర్సులో శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. ఒక్కో బ్యాచ్‌లో 30 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# ఓం ఫౌండేషన్ ద్వారా కుట్టు మిషన్లు పంపిణీ చేసిన రామ్ కుమార్



**రౌతులపూడి,జూలై 15 (వార్తాప్రభ) :** రౌతులపూడి మండలం శివారు గ్రామ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో బిజెపి సీనియర్ నాయకులు చిలుకూరి రామ్ కుమార్ అధ్యక్షతన పేదవారికి కుట్టు మిషన్లు,25 మందికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఓం ఫౌండేషన్ నాయకులు సుర్ల శ్రీను ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా పలు గ్రామాల నుండి మహిళలు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి రాంకుమార్ మాట్లాడుతూ ధర్మం అనేది మనం చెబితే ఏది రాదని సజావుగా సాగుతూ ఉంటుందని సనాతన ధర్మం అనేది ప్రతి ఒక్కరి ఆశయంతో పని చేయాలని హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలని హిందూ ధర్మం అనేది మానవత్వానికి మంచికి సంబంధించిందని లేనివారిని ఉన్నవారు ప్రోత్సహించి వారికి సహా సహకారాలు అందించాలని వాటిలో మన హోమ్ ఫౌండేషన్ ముందు ఉందని రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు ఈ ఫౌండేషన్ ద్వారా పేదవారికి అనేక కార్యక్రమాలు చేసి వారికి బాసటగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి హోమ్ ఫౌండేషన్ అధిపతులు యామల దొర ,చిత్ర పాపారావు, స్కూల్ చైర్మన్ ఎగదాసు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ విజయం సాధిస్తాం అన్న సీనియర్ నియోజకవర్గ నాయకులు

-నెక్కలపు శ్రీనివాసరావు( ఎన్టీవీ ప్రసాద్)



**విస్సన్నపేట,జూలై 15 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీ అత్యధిక గ్రామపంచాయతీలను మండల ప్రజా పరిషత్ లను జడ్పిటిసి స్థానాలను సాధించేందుకు సమిష్టిగా కృషి చేస్తామని తిరువూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు నెక్కలపు శ్రీనివాసరావు (ఎన్టీవీ ప్రసాద్ ) మర్యాదపూర్వక కలయికలో మంత్రివర్యులు లోకేష్ బాబుకు చెప్పామన్నారు. టీ కప్పులో తుఫాను బట్టి చిన్న చిన్న సంఘటనలు సమసిపోతాయని పోల్ మేనేజ్మెంట్ లో ఉన్న అపారమైన అనుభవం వైరి వర్గాల గజకర్ణ గోకర్ణ టక్కు టమార ఎత్తులను చిత్తు చేసి ఘనవిజయాలను సాధిస్తామని చెప్పామన్నారు.

